Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



పల్లెనిద్రలో భాగంగా బుధవారం రాత్రి నందిగామ మండలం జొన్నలగడ్డలో కలెక్టర్ బి. లక్ష్మీకాంతం పర్యటించారు. గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వీఆర్వో కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాన చేస్తున్న కలెక్టర్.

– న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

ఈనాడు అమరావతి

గురువారం 24 ఆగస్టు 2017 | 20 పేజీలు



టంగుటూరి ప్రకాశంపంతులు 146వ జయంతి సందర్భంగా బుధవారం విజయవాడ ఘంటసాల ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలోని ఓ దృశ్యం

ధర తగ్గేలా చూడమ్మా..!

అంతరాలయ దర్శనం నోచుకోక భక్తుల్లో అసంతృప్తి

ముఖ్యమంత్రి వద్దకు వెళ్లనున్న దుర్గగుడి టిక్కెట్ల అంశం

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

దుర్గగుడి అంతరాలయ దర్శనం అందరికీ అందుబాటులోనికి రావాలంటే ఖచ్చితంగా టిక్కెట్టు ధరను తగ్గించాల్సిన అవసరం ఉంది. భక్తులంతా ముక్తకంఠంతో ఇదే కోరుకుంటునన్నారు. గత ఏడాదిగా టిక్కెట్ ధర పెంచిన నుంచి అంతరాలయ భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఆలయ అధికారులు చెబుతున్నట్టుగా.. టిక్కెట్టు ధర తగ్గిస్తే ఆదాయం పడిపోవడం జరగదు. రూ.300 టిక్కెట్ ధర ఉండడంతో అంతరాలంయలోనికి వెళ్లలేక.. దూరం నుంచే అమ్మవారిని దర్శించుకుని వెనుదిరుగుతున్న భక్తుల సంఖ్య నిత్యం వేల సంఖ్యలో ఉంటోంది. కేవలం దసరా, భవానీదీక్షలు, పుష్కరాలు వంటి వేడుకల సమయంలోనే రూ.300 ధరను టిక్కెట్‌గా నిర్ణయించేవాళ్లు. ఆ సమయంలోనూ పరిమితంగానే వీటిని కొని దర్శించుకునేవాళ్లు ఉండేవారు. రూ.వంద టిక్కెట్ ధర ఉన్నప్పుటి కంటే.. రూ.300 పెంచిన తర్వాత అంతరాలయం భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ప్రస్తుతం టిక్కెట్ ధరలు తగ్గించాలంటూ దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి మన్మోహన్‌సింగ్ దగ్గరకు వ్యవహారం చేరడంతో.. దీనిపై తుది నిర్ణయం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే ఉండబోతోంది. ఆలయ అభివృద్ధి, భక్తులకు వసతులు, కాటేజ్‌ల నిర్మాణం సహా పలు విషయాలపై ఇప్పటికే పాలకమండలి సభ్యులు, ఈవో సూర్యకుమారి కలిసి ముఖ్యకార్యదర్శి వద్ద చర్చించారు. ఎలాగైనా దసరా లోపు ప్రధానంగా టిక్కెట్ ధరను తగ్గించే విషయంపై పాలకమండలి సభ్యులు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరించనున్నట్టు ముఖ్యకార్యదర్శి తెలిపారని పాలకమండలి ఛైర్మన్ గౌరంగబాబు తెలిపారు. ముఖ్యమంత్రిని సైతం ఈ విషయంలో కలవనున్నట్టు పాలకమండలి సభ్యులు పేర్కొన్నారు. అవసరమైతే ఆలయానికి **(మిగతా 19లో)**



ఒక్క కాటేజీ లేదు..

భక్తులకు సకల వసతులు ఉన్న తిరుపతిలోనే టిక్కెట్ ధర రూ.300 ఉంది. అలాంటిది భక్తులకు కనీస వసతులు లేని దుర్గగుడిలోనూ అదే స్థాయిలో టిక్కెట్ ధరను నిర్ణయించడం సరైన నిర్ణయం కాదు. కనీసం ఆలయానికి వచ్చి ఒక రోజు ఉందామన్నా.. ఒక్కటంటే ఒక్క కాటేజీ లేదు. నగరంలోని హోటళ్లలో ఉండాల్సిందే తప్ప.. మరో ఆధారం లేదు. ఇలాంటి సమయంలో భక్తులను మరింత ఎక్కువ వచ్చేలా చేయాలంటే.. అన్ని రకాలుగానూ వారికి సౌకర్యంగా ఉండేలా చూడాలి. అంతే తప్ప ఆలయానికి ఆదాయం లేదనే సాకుతో.. ఒకేసారి రెండు రెట్లు భారం మోపడం వల్ల ఫలితం ఉండదు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పూర్తయి, భక్తులు స్వేచ్ఛగా వచ్చి ఉండేందుకు వసతులు కల్పించాక.. అవసరమైతే ఒక రూ.50 ధర పెంచినా ఎవరూ బాధపడరు. ఇప్పటికైనా.. ఆలయ అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆలయానికి ఆదాయం పెంచే మార్గాలు అనేకం ఉన్నాయి. పక్కా వాణిజ్య ప్రాంతాలలో ఆలయానికి ఉన్న భూములను సక్రమంగా వినియోగించుకోగలిగితే.. ఇలా భక్తులపై భరించలేని భారం మోపాల్సిన అవసరం ఉండదు.

జిల్లా పరిషత్ సీఈవోగా శ్రీదేవి




మచిలీపట్నం: జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా కె.శ్రీదేవి నియమితులయ్యారు. గతంలో గుంటూరు జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిణిగా పని చేసిన ఆమె ప్రస్తుతం బాపట్లలోని విస్తరణ శిక్షణా కేంద్రం వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. కృష్ణా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పోస్టు గత కొద్ది నెలలుగా భర్తీ చేయకపోవడంతో ఇన్‌ఛార్జి అధికారులే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్.వి.వి.సత్యనారాయణ ఇన్‌ఛార్జి సీఈవోగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల సీఈవోల నియామకంలో భాగంగా ఎట్టకేలకు జిల్లాకు సీఈవోగా శ్రీదేవిని నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి జవహర్‌రెడ్డి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

నచ్చితే.. లక్షలే..!

రవాణా శాఖకు భారీ ఆదాయం

విజయవాడలో వాహన నంబర్లకు పోటాపోటీ



సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే

వాహనాల ప్రీమియం నంబర్లపై ఉన్న మోజు రవాణాశాఖకు కాసుల పంట పండిస్తోంది. ప్రీమియం నెంబర్లు సొంతం చేసుకునేందుకు వాహన యజమానుల్లో పోటీ నెలకొంది. నచ్చిన సంఖ్య కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నవారి సంఖ్య జిల్లాలో రోజురోజుకు పెరుగుతోంది. ఫలితంగా రవాణా శాఖకు రూ.లక్షల్లో ఆదాయం సమకూరుతోంది.

నచ్చిన నంబర్లంటే క్రేజ్: వాహనాలకు తమకు నచ్చిన నంబర్లంటే చాలా మందికి అమితాసక్తి. కొంత మంది తమ లక్కీ నంబర్ల కోసం పాకులాడితే మరికొంత మంది ప్రత్యేకంగా కనిపించే 1, 999, 6789, 9999 వంటి సంఖ్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వాహన యజమానుల ఆసక్తిని గమనించిన రవాణాశాఖ ఆయా ప్రీమియం నంబర్లకు ప్రత్యేకమైన రుసుం నిర్ణయించింది. ఈమేరకు తమకు కావాల్సిన నంబరు కావాల్సిన వారు సదరు నంబరుకు ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించాలి. ఒక వేళ ఒకే నంబరు కోసం ఎవరైనా పోటీ వస్తే వేలం వేసి ఎక్కువ మొత్తం చెల్లించిన వారికి ఆ నంబరు కేటాయిస్తున్నారు.

రూ.లక్షల్లో వెచ్చిస్తున్నారు..: ఇష్టమైన సంఖ్యను సొంతం చేసుకునేందుకు వాహన యజమానులు పోటీ పడుతున్నారు. ఒక్కో నంబరు కోసం పదుల **(మిగతా 19లో)**

రూ.లక్షలు పలికిన నెంబర్లు


ఏపీ16డిఆర్6666... రూ.5.10లక్షలు

ఏపీ16డిఆర్1234... రూ.3.90లక్షలు

ఏపీ16డిఆర్3333... రూ.3.70లక్షలు

ప్రీమియం నంబర్ల కోసం ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో వేలం వేశారు. ఈ 3 రోజుల వేలంలో ఆయా వాహనాల నెంబర్ల కోసం పోటీలు పడ్డారు. విజయవాడ ఉపరవాణా కమిషనర్ కార్యాలయం పరిధిలో 'ఏపీ16డిఆర్' సిరీస్‌లో ప్రీమియం నంబర్లు వచ్చాయి. విజయవాడలో మాత్రం ఈ నెంబర్లు కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. వందలాది మంది నంబరుకు చెల్లించాల్సిన రుసుముకన్నా రూ.లక్షలు అదనంగా చెల్లించి వాటిని సొంతం చేసుకున్న తీరు ఇది.

ముందడుగు పడింది..!



మల్లవల్లిలో పారిశ్రామిక వాడ

భూ కేటాయింపులకు కార్యాచరణ

తొలివిడతగా 360 ఎకరాలకు ఆన్‌లైన్ అర్జీలు

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే

నవ్యాంధ్రలో పారిశ్రామిక ప్రగతికి కీలకంగా భావిస్తున్న మల్లవల్లిలో పరిశ్రమల స్థాపనకు వీలుగా ప్రాథమిక కార్యాచరణ ప్రారంభమైంది. భూ కేటాయింపులకు సంబంధించి తీవ్ర కసరత్తు చేస్తున్న ప్రభుత్వం తొలివిడత కేటాయింపుల ప్రక్రియపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా గుత్త(బల్క్)గా వివిధ పరిశ్రమలకు భూములిచ్చేందుకు ఆన్‌లైన్ అర్జీలను ఆహ్వానించింది. ఇంతకుముందు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్న వాటిల్లో కొన్నింటికి ఈ భూముల్ని కేటాయించనున్నారు. ఇప్పటికే వీటిపై తుది నిర్ణయానికి వచ్చిన సర్కారు, పారదర్శకత కోసం ఆన్‌లైన్ కేటాయింపులకు అనుగుణంగా కసరత్తు చేపట్టింది.

ఇందానీ వంటి అంతర్జాతీయ సంస్థలతో పాటు మరెన్నో సంస్థలు తమ యూనిట్ల స్థాపనకు మల్లవల్లినే ఎంచుకున్నారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు వివిధ సంఘాలు అమితాసక్తిని కనబరుస్తున్నాయి. ప్రాధాన్యతా క్రమంలో వీటికి భూ కేటాయింపులు దశలవారీగా జరిపేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ఇదీ భూ బ్యాంక్

బాపులపాడు మండలం మల్లవల్లిలో ఫుడ్‌పార్కు కోసం 100 ఎకరాలు, పారిశ్రామిక పార్కు కోసం 1,260 ఎకరాల భూ బ్యాంక్‌ను ఏపీఐఐసీ సిద్ధం చేసింది. ఇప్పటికే వంద ఎకరాల లేఅవుట్‌లో రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం దాదాపుగా పూర్తి కావొచ్చింది. 1,260 ఎకరాల లేఅవుట్ ఖరారుకు సీఆర్డీఏ ఆమోదం కోసం దస్త్రాన్ని పంపారు. దీనికి ఆమోదం లభించడం లాంఛనమే.



తొలి విడతగా 360 ఎకరాలు : ఎకరం ధర రూ.16 లక్షలుగా నిర్ణయించిన ప్రభుత్వం భూ కేటాయింపుల్లో భాగంగా తొలివిడతగా కొన్ని సంస్థలతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. నాలుగు సంస్థలకు ఈ 360 ఎకరాలను కేటాయించనున్నారు. ఇప్పటికే ఆయా సంస్థలు తమ అవసరాలు తెలుపుతూ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాయి. ఇంచుమించుగా ఈ ప్రకారమే భూమిని కేటాయించనున్నారు. ఇప్పటికే ఆయా సంస్థలు ఆన్‌లైన్‌లో ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

అశోక్ లేల్యాండ్ : ప్రముఖ లారీ తయారీ సంస్థ అశోక్ లేల్యాండ్ నవ్యాంధ్రలో బాడీ బిల్డింగ్ యూనిట్‌ను నెలకొల్పేందుకు ఎప్పట్నుంచో ఆసక్తి చూపుతోంది. ఇందుకోసం వందెకరాల భూమిని కేటాయించాలని ఏపీఐఐసీకు దరఖాస్తు చేసుకుంది.

జాతీయ రహదారుల సంస్థ : జాతీయ రహదారుల సంస్థ మల్లవల్లి పారిశ్రామిక వాడలో లాజిస్టిక్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఇప్పటికే ప్రభుత్వంతో ఎంవోయూ పూర్తి చేసుకుంది. ఈ సంస్థకు 150 ఎకరాలు కేటాయించనున్నారు.



స్పిన్నింగ్ మిల్లులు : ప్రముఖ స్పిన్నింగ్ మిల్లులైన మోహన్ స్పింటెక్స్, వాంటేజ్ సంస్థలు మల్లవల్లిలో తమ యూనిట్లు నెలకొల్పేందుకు సంసిద్ధంగా ఉన్నాయి. ఇందులో భాగంగా మోహన్ స్పింటెక్స్‌కు 80 ఎకరాలు, వాంటేజ్‌కు 30 ఎకరాలు కేటాయించనున్నట్లు తెలుస్తోంది.

ఫుడ్‌పార్కు కోసం ఎదురుచూపులు : కేంద్రం రెండేళ్ల క్రితమే మంజూరు చేసిన మెగా ఫుడ్‌పార్కుకు మల్లవల్లిలో వందెకరాలను కేటాయించారు. ఇందులో 57 ఎకరాలు ఫుడ్‌పార్కుకు, మిగతా 43 ఎకరాలు ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు కేటాయించేలా ప్రణాళిక రూపొందించారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఇక్కడ మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి కొలిక్కి తెచ్చారు. రూ.నాలుగు కోట్ల వ్యయంతో రహదారులు, మురుగు పారుదల వ్యవస్థ, రూ.కోటిన్నర వ్యయంతో ప్రహరీ నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేశారు. విద్యుత్తు అవసరాల కోసం ఇప్పటికే రూ.1.90 కోట్లతో పనులు చేపట్టినట్లు సమాచారం. 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మించడం, నూజివీడు పురపాలక సంఘం నుంచి నీటిని ఇక్కడకు మళ్లించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు.


ఫుడ్‌పార్కులో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ


మీర్జాపురం నుంచి పారిశ్రామిక వాడకు వెళ్లే రహదారిని విస్తరించి అభివృద్ధి చేస్తున్న దృశ్యం

రహ'దారి'న పడితే పరుగులే : పెదన-విస్సన్నపేట రహదారి నుంచి మీర్జాపురం మీదుగా మల్లవల్లి పారిశ్రామిక వాడకు చేరుకునే రహదారిని ఇప్పటికే విస్తరించారు. దీనిని బీటీతో అభివృద్ధి చేయడానికి వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 0.5 ఎకరాల భూమిని సేకరించాల్సి రావడంతో ఈ పనులకు అవరోధం ఏర్పడింది. ఈ భూమి ఏపీఐఐసీ ఆధానంలోకి వస్తే గానీ అప్రోచ్ రహదారి అభివృద్ధి కార్యరూపం దాల్చదు. మరోవైపు మీర్జాపురం, కొత్త మల్లవల్లి గ్రామాల్లో ప్రవేశించకుండా మీర్జాపురం శివారు నుంచి నేరుగా బాహ్య రహదారిని నిర్మించేందుకు ఏపీఐఐసీ చర్యలు చేపట్టింది. ఇందుకోసం దాదాపు 40 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, రెవెన్యూ శాఖ ఇందుకు అవసరమైన కసరత్తు పూర్తి చేసింది. రైతుల్నుంచి ఈ భూమిని తీసుకోవాల్సి ఉంది. ఈ రెండు రహదారుల నిర్మాణం కార్యరూపం దాల్చితే పారిశ్రామికవాడ పనులు జోరందుకుంటాయని ఏపీఐఐసీ అధికారి ఒకరు 'న్యూస్‌టుడే'కు చెప్పారు.



ఏఎన్‌యూలో పర్యటించిన చైనా బృందం

ఏఎన్‌యూ: చైనాకు చెందిన జీఐఐసీ సంస్థ ప్రతినిధులు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం పర్యటించారు. విజయవాడలో జీఐఐసీ నిర్మించబోయే విజయవాడ స్క్వేర్‌కి ఏఎన్‌యూకు చెందిన ఆర్కిటెక్చర్ కోర్సు విద్యార్థుల సహాయాన్ని తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా చైనా ప్రతినిధులు తెలిపారు. ఈ విషయమై ఉపకులపతి ఆచార్య రాజేంద్రప్రసాద్‌తో చర్చించారు. శని, ఆదివారాల్లో చైనా ఆర్కిటెక్ట్స్ ఏఎన్‌యూ విద్యార్థులకు పాఠాలు బోధించనున్నారని వెల్లడించారు. ఇక్కడి విద్యార్థులను చైనా తీసుకెళ్లి మరింత శిక్షణ ఇస్తామని వారు వీసీకి హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో చైనా భాగస్వామ్యం అవుతున్నందుకు వీసీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి విభాగం సంచాలకుడు జీవీఎస్ఆర్ ఆంజనేయులు, జీఐఐసీ ప్రతినిధులు ఝూంగ్‌హుయి, ఝూ జిబాయో, సుపై, సన్‌యూజీ, డాంగ్ తైనియో తదితరులు పాల్గొన్నారు.


చైనా ప్రతినిధులతో చర్చిస్తున్న వీసీ

ఉద్యోగావకాశాలు
APPOINTMENTS

WANTED

Qualified, energetic and self motivated Female candidates for the position of

Student counsellor

Qualification: Any B.Tech, B.Com, B.Sc Graduate or equivalent with good communication, Inter personal skills and willing to work in shifts may apply.

Walk in interviews from 10:00 AM - 5:00PM at:

ACE ENGINEERING ACADEMY
59-6-17, Rama Chandra Nagar, Opp. Stella College, Near Benz Circle, Vijayawada - 520008.
Cont: 0866-2490001, 9341699966
Last date to apply : 31-08-2017

Please bring in updated CV / Resume to the interview.

కూచిపూడి అభివృద్ధి దాతలకు పన్ను రాయితీ

కూచిపూడి, న్యూస్‌టుడే : కూచిపూడిలో సిలికానాంధ్ర చేస్తున్న అభివృద్ధికి నగదు సాయం అందిస్తున్న దాతలకు పన్నురాయితీ స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ద్వారా ఉంటుందని స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ప్లానింగ్ బోర్డు సీఈవో డాక్టర్ గంగయ్య పేర్కొన్నారు. మొవ్వ మండలం కూచిపూడిలో సిలికానాంధ్ర ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న సిలికానాంధ్ర సంజీవని వైద్యశాల నిర్మాణ ప్లానింగ్ పనులపై బుధవారం సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిభొట్ల ఆనంద్‌తో ఆయన చర్చించారు. అనంతరం కూచిపూడి ఇందిరానగర్‌లో ఇంటింటికి పంచాయతీ నీటిని అందించేలా ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్, కుళాయిలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌తోపాటుగా ప్రభుత్వ పరంగా సహకరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సిలికానాంధ్ర ప్రాజెక్ట్ ప్రజలకు సేవ చేసే ఒక మంచి ప్రాజెక్టుగా ప్రశంసించారు. రాష్ట్రంలోని ప్రతిజిల్లాలో రెండు గ్రామాలను, 110 మున్సిపల్ వార్డులను ముందుగా మోడల్ గ్రామాలు, వార్డులుగా ప్రకటించి అనంతరం మిగిలిన వాటిని కూడా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ దీపక్, మాజీ సర్పంచి పెనుమూడి కృష్ణ, కిల్లారిశెట్టి జానకిరామ్, కాశీవిశ్వనాథం, నాయకులు అన్నే రాజేంద్రకుమార్, పామర్తి శివకుమార్, పసుమర్తి వెంకటేశ్వరరావు, ఫణి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.


కూచిపూడిలో ఇంటింటికి తాగునీటి కుళాయి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ బోర్డు సీఈఓ డాక్టర్ గంగయ్య, కూచిభొట్ల ఆనంద్


Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

25 నుంచి నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు

పటమట, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం, ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు నగరంలోని స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు నేత్రదాన ప్రచార పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సమరం అన్నారు. బుధవారం బెంజిసర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 35 లక్షల మంది నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్నారని, వీరిలో సగం మంది చిన్నారులేనన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ద్వారా ఇంత వరకు 885 మంది అంధులకు చూపును ప్రసాదించడం జరిగిందన్నారు. పక్షోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నేత్రదానంపై వ్యాసరచన, చిత్రలేఖనం, పోటీలు, పాటల పోటీలు, క్విజ్ నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబరు 6న నల్లగుడ్డు అంధత్వం ఉన్న వారికి స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహిస్తామని, ఎంపికైన వారికి నల్లగుడ్డు మార్పిడి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య, డాక్టర్ మారు, డాక్టర్ దీక్ష, డాక్టర్ కీర్తి పాల్గొన్నారు.



ప్రజల్లో ఐక్యత కోసం వాడవాడలా గణేష్ ఉత్సవాలు నిర్వహించే సంప్రదాయాన్ని స్వాతంత్ర్యానికి పూర్వం బాలగంగాధర్ తిలక్ ప్రారంభించారు. ఇంతింతై వటుదింతై అన్న తరహాలో ఇప్పుడు గణేష్ ఉత్సవాలు వీధి వీధికి విస్తరించాయి.. కళాశాల యువత మొదలు కాలనీ సంఘాల వరకు పదకొండు రోజుల ఉత్సవాల నిర్వహణకు ముందుకొస్తున్నారు.. ఉత్సవాలను క్రమ పద్ధతిలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసుల శాఖ నియమాలు, నిబంధనలను తీసుకొచ్చి అమలు చేస్తోంది.



విఘ్నేశ్వరా... నీ పూజకే విఘ్నాలా!

- ✦ నోటరీ, అగ్నిమాపకశాఖ నిరభ్యంతర పత్రాల నిబంధనలపై ఆవేదన
- ✦ పది రోజుల ముందు చెప్పి ఉంటే బాగుండేదని విమర్శలు
- ✦ ఆ రెండు నిబంధనలు సడలించాలని పలువురి విజ్ఞప్తులు
- ✦ గుంటూరులో 1000, విజయవాడలో 1080 పందిళ్లకు అనుమతి

న్యూస్‌టుడే, దుగ్గిరాల

ఇంతవరకు ఎవరికీ అభ్యంతరం లేకపోయినా పండగ దగ్గర పడిన తరుణంలో కొత్త నియమాలు, నిబంధనలు విధిస్తూ ఉత్సవాలను నిరుత్సాహపర్చడంపై భక్త బృందాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. వేల సంఖ్యలో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న తరుణంలో విఘ్నేశ్వరుడి పూజకు ప్రతిబంధకంగా మారిన రెండు నిబంధనలపై సడలింపులు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

ఇవీ సాధారణ నిబంధనలు...: సాధారణంగా ఎక్కడైనా వినాయకుడి విగ్రహం పెడితే కమిటీ ఏర్పాటు, వారి ఆధార్ కార్డులతో సహా వివరాలు, నిమజ్జనం చేసే వాహనం రిజిస్ట్రేషన్, డ్రైవర్‌కు లైసెన్స్, నిమజ్జనం ఊరేగింపు చేసే మార్గం, ఏ విధమైన అలజడులు చేసినా కమిటీదే పూర్తి బాధ్యత అంటూ సంతకాలు తీసుకుంటారు. విద్యుత్తు సరఫరా ధ్రువీకరణ, మైకు అనుమతి కోసం చలానా ఇవన్నీ ఉంటాయి. ఇవి ఎప్పుడూ ఉండేవే. వీటిని ఎవరూ కాదనరు. భక్తబృందాలు వీటన్నింటినీ అందిస్తున్నారు.



కె.ఆర్.కొండూరు యువకులు తెచ్చిన పత్రాలు పరిశీలిస్తున్న పోలీసు సిబ్బంది

వీటితో కాళ్లతిప్పట...: ఈ ఏడాది ఎక్కడైతే విగ్రహం పెడుతున్నారో ఆ కమిటీ సభ్యులు న్యాయవాది వద్ద నోటరీ చేయించాలని, అగ్నిమాపక సిబ్బంది చేత నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం తేవాలని నిబంధన విధించడంతో భక్తులు బేజారెత్తుతున్నారు. ఇవి కావాలని కనీసం వారం ముందు అయినా పోలీసులు ప్రకటించారా అంటే అదీ లేదు. పండగ మూడు రోజుల్లోకి వచ్చేశాక ఇప్పుడు నోటరీ, అగ్నిమాపక ధ్రువీకరణ అంటే తేలిగ్గా వస్తాయా? వాటికి ఎన్నిపాట్లు పడాలి? ఇప్పుడు వాడవాడలా తలెత్తుతున్న ప్రశ్న. ప్రజల అభీష్టాన్ని గౌరవించి పోలీసులు ఈ రెండు నిబంధనలు సడలించాలని అందరూ కోరుతున్నారు. గుంటూరు నగరంలో ఇప్పటివరకు సుమారు వెయ్యి పందిళ్లకు అనుమతి మంజూరు చేసినట్లు పోలీసులు తెలిపారు. గురువారం, శుక్రవారం సైతం మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశముందని పేర్కొంటున్నారు.



ఇన్ని కాగితాలు పూర్తి చేయాలా అంటూ ఆవేదనలో ఈమని యువకులు

విజయవాడలో ఇదీ పరిస్థితి...


గవర్నరుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వినాయకచవితి పందిళ్ల సందడి చివరి దశకు చేరుకుంది. వినాయకచవితికి ఇంకా ఒక రోజే గడువు ఉండటంతో అనుమతులు వేగవంతం చేస్తున్నారు. ఇప్పటి వరకు విజయవాడ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1080 పందిళ్లకు అనుమతులు ఇచ్చారు. 20 దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇంకా దరఖాస్తులు వస్తుండటంతో వాటికి వెను వెంటనే అనుమతులు ఇచ్చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.


నిర్వాహకులకు సూచనలు : వినాయకచవితి పందిళ్లు వేసే వారు మూడు చోట్ల అనుమతులు తెచ్చుకోవాల్సి వస్తోంది. విజయవాడ నగర పరిధిలోని వారు నగరపాలక సంస్థ నుంచి అనుమతి తెచ్చుకోవాలి. గ్రామాల పరిధిలో వారు పంచాయితీ నుంచి అనుమతి పత్రం తీసుకోవాలి. దీంతో పాటు అగ్నిమాపకశాఖ, విద్యుత్తుశాఖల నుంచి నిరభ్యంతర పత్రం తెచ్చుకోవాలి. పోలీస్ కమిషనరేట్‌లోని సమీకృత పోలీసు సేవాకేంద్రంలో ఇచ్చే దరఖాస్తును పూర్తి చేసి దానితో ఈ పత్రాలను జత చేసి సమీకృత పోలీస్ సేవా కేంద్రంలో ఇస్తే పోలీసులు వాటిని పరిశీలించి అనుమతి పత్రం ఇస్తారు.

అన్నీ ఒకేచోట ఉంటే మేలు... : కాగా నిర్వాహకులు అనుమతుల కోసం నగర పాలకసంస్థ, అగ్నిమాపకశాఖ, విద్యుత్తు శాఖల నుంచి అనుమతులు కోసం ఆయా శాఖల వద్దకు తిరగాల్సి వస్తోంది. ఇలా కాకుండా వీరందరి అనుమతుల కోసం అన్ని శాఖలను ఒకే వేదికపై ఏర్పాటు చేస్తే బాగుంటుందని నిర్వాహకులు కోరుతున్నారు. శుక్రవారమే వినాయకచవితి కావటంతో నిర్వాహకులు ఆయా కార్యాలయాల చుట్టూ తిరిగేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

రాష్ట్రంలో 22 మార్కెట్ యార్డుల్లో 'ఈనామ్' పథకం

దేవీచౌక్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఈనామ్' పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 22 మార్కెట్ యార్డుల్లో అమలు చేయనున్నట్టు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఇస్రార్ అహ్మద్ వెల్లడించారు. ఈ పథకం ద్వారా దళారుల ప్రమేయం లేకుండా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించవచ్చన్నారు. సుబాబుల్ కలప రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకుగానూ రాజమహేంద్రవరంలోని ఇంటర్నేషనల్ పేపరుమిల్లు యాజమాన్యంతో చర్చించేందుకు ప్రతినిధి బృందంతో కలిసి వచ్చిన ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 3 లక్షల ఎకరాల్లో సుబాబుల్ సాగు జరుగుతోందన్నారు. నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల మార్కెట్ కమిటీల ద్వారా రాజమహేంద్రవరంలోని ఇంటర్నేషనల్ పేపరుమిల్లు యాజమాన్యం రోజుకు 2 టన్నుల కలపను కొనుగోలు చేస్తోందన్నారు. అయితే మధ్య దళారుల ప్రమేయం వల్ల రైతులకు టన్నుకు రూ.4,400 చెల్లిస్తున్నారన్నారు. రైతులకు చెల్లిస్తున్న ధరను మరింత పెంచేలా యాజమాన్యాన్ని ఒప్పించేందుకు ప్రతినిధి బృందంతో కలిసి ఇక్కడికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట నందిగామ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సి. హెచ్. శ్రీనివాసరావు, జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లెల గాంధీ, కంచికచర్ల మార్కెట్ కమిటీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్లు రాజశేఖర్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.





Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ద్విచక్ర వాహనం, టిప్పర్ ఢీ

ఇద్దరు యువకుల దుర్మరణం



ప్రమాద స్థలంలో నరేష్, నిరీక్షణరావు మృతదేహాలు



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

గొట్టిపాడు (గ్రామీణ ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని గనికపూడి గ్రామానికి చెందిన నేలం నరేష్ (33), జొన్నల గడ్డ నిరీక్షణరావు (35) మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం జరిగిన క్రెడిట్ క్యాంపునకు హాజరై, మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. ప్రత్తిపాడు-గొట్టిపాడు మార్గంలోని కుంట వద్దకు చేరుతుండగా, ఎదురుగా వేగంగా వస్తున్న టిప్పర్ లారీ ఢీకొంది. ద్విచక్ర వాహనంపై నుంచి ఇద్దరూ రోడ్డుపై పడటంతో, తలల వెనుక భాగంలో పెద్ద దెబ్బలు తగిలాయి. తీవ్ర రక్తస్రావంతో ఇద్దరూ అక్కడిక్కడే చనిపోయారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాలపై పడి గుండెలవిసేలా రోదించారు. వారిద్దరి మృతితో గ్రామంలో విషాదచ్ఛాయలు అలముకున్నాయి.

నరేష్ ఆటో నడుపుతూ, నిరీక్షణరావు తాపీ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. చేబ్రోలు సీఐ రవికుమార్, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు ఎస్సైలు శ్రీనివాసరావు, అశోక్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, పరిస్థితిని సమీక్షించారు. టిప్పర్ లారీ డ్రైవరు పోలీసులు అదుపులో ఉన్నారు. తమకు న్యాయం చేయాలంటూ మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు కోరడంతో, తప్పకుండా న్యాయం చేస్తామని సీఐ భరోసా ఇచ్చారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ప్రమాదంతో దాదాపు గంట పాటు రాకపోకలు నిలిచిపోవడంతో, పోలీసులు మృతదేహాలను రోడ్డుపై నుంచి తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు

కల్తీని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ఇద్దరి అరెస్టు



నిందితులను చూపుతున్న ఏసీపీ నాయుడు, పక్కన ఎస్సై నరేష్‌కుమార్

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : కల్తీ, నకిలీల తయారీలను అడ్డుకొనేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని ఇన్‌ఛార్జి ఏసీపీ నాయుడు స్పష్టం చేశారు. బుధవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ న్యూరాజరాజేశ్వరిపేటలో నకిలీ, కల్తీ నెయ్యి విక్రేతలను అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు. న్యూరాజరాజేశ్వరిపేటలో లక్ష్మీ ఘీ పేరిట కొలుసు సుబ్రహ్మణ్యం(23), గొరిపర్తి శ్రీనివాసరావు(34)లు సంయుక్తంగా కలిసి నెయ్యి కేంద్రం నడుపుతున్నారని, . ఈ కేంద్రంలో కల్తీ నెయ్యి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సైలు నరేష్ కుమార్, రామకృష్ణలు సిబ్బందితో దాడులు జరిపినట్లు వివరించారు. సుమారు 100లీటర్లు కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. రకరకాల పేర్లతో నెయ్యి ప్యాకెట్లను మార్కెట్‌లోకి పంపిస్తున్నట్లు చెప్పారు. వాటికి అనుమతులు లేవన్నారు. నెయ్యిలో పామాయిల్ కలిపి కల్తీ చేసి ప్రజారోగ్యాన్ని పాడు చేస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డెంగీ లక్షణాలతో రెల్వే ఉద్యోగి మృతి!



మృతుడు సాంబమూర్తి (పాతచిత్రం)

చిట్టినగర్, న్యూస్‌టుడే: డెంగీ లక్షణాలతో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పాతరాజరాజేశ్వరీపేటలో బుధవారం చోటుచేసుకుంది. అడపాల సాంబమూర్తి (46) రైల్వే ఉద్యోగి. పాత రాజరాజేశ్వరీపేట జ్యుడీషియల్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గత 15 రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు. కుటుంబ సభ్యులు అతనిని విజయవాడ రైల్వే ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ 10 రోజులకు పైగా చికిత్స పొందారు. జ్వరం తగ్గకపోవడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. అతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. అతని కుటుంబ సభ్యులు మాత్రం డెంగీ వ్యాధితో మృతి చెందారని చెబుతున్నారు. విషయాన్ని స్థానిక కార్పొరేటర్ జయలక్ష్మి నగర పాలక సంస్థ కమిషనర్ నివాస్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆయన నగర పాలక సంస్థ అధికారులను పంపించారు. వారు సాంబమూర్తి ఇంట్లో పరిశీలించారు. రోలులో, పాత టైర్లలో కనిపించిన లార్వా తొలగించారు. అనంతరం బయోలజిస్టు నూకరాజు, కమిషనర్ ఆదేశాల మేరకు సాంబమూర్తికి వైద్యం చేసిన ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో మాట్లాడారు. డెంగీతో చనిపోయాడని తాము చెప్పలేదని, తమ వద్దకు వచ్చే సరికి న్యూమోనియాతో బాధపడుతున్నాడని చెప్పామని, దాని వల్లే చనిపోయాడని వైద్యులు నూకరాజుకు చెప్పినట్లు కార్పొరేటర్ జయలక్ష్మి వెల్లడించారు. పారిశుధ్యం అధ్వానంగా ఉండటం, తాగునీరు కూడా సక్రమంగా లేకపోవడం వల్లే డెంగీ ప్రబలి సాంబమూర్తి మృతి చెందాడని స్థానికులు సైతం ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది జ్వరాలతో బాధపడుతున్నారని చెప్పారు. జ్వరంతో వై.గిరీశ్వర్(14), ఆచర్ల దేవాంశ్(2), విక్షిత్‌కుమార్(2), మహంతి సాత్విక్ (1 1/2) రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వివరించారు. అధికారులు స్పందించి పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యార్థుల మృతిపై విచారణ

అర్ధరాత్రి వరకు కొనసాగింపు



ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న క్రోసూరు ఎస్సై సురేష్

అచ్చంపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు విద్యార్థుల సంఘటనపై మంగళవారం రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల జిల్లా సమన్వయకర్త సి.వి.వి.బి.లక్ష్మీ విచారణ చేపట్టారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి ఏడాది చదువుతున్న చందా ఆదినారాయణ(17), మల్లాబత్తిని అనీల్(18)లు ద్విచక్రవాహనంపై వేగంగా వెళుతూ, మలుపు వద్ద ప్రమాద సూచిక ఇనుప స్తంభాన్ని ఢీకొని, రహదారి పక్కనున్న కందకంలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరిద్దరూ జూనియర్ కళాశాల నుంచి బయటకు ఎలా వచ్చారు? అనుమతి తీసుకున్నారా? ఎవరు ఇచ్చారు? ఆ సమయంలో విధుల్లోని అధ్యాపకులు, కాపలా సిబ్బంది ఎవరు? తదితరాల గురించి లక్ష్మీ ఉపాధ్యాయులు, ఇతర విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి ఆదినారాయణ 21న మధ్యాహ్నం, తన బంధువుల చరవాణి నుంచి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌కు ఫోన్ చేయించి, రెవెన్యూ కార్యాలయానికి వెళ్లాలంటూ అనుమతి తీసుకున్నట్లు తేలింది. కొత్త ద్విచక్ర వాహనంతో ఆదినారాయణ, 21న మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో కళాశాలలో ఉన్న తన సహచర విద్యార్థి అనిల్‌ను ఎక్కించుకొని, ప్రమాదం బారిన పడినట్లు అధికారి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి ఆదేశాల మేరకు లక్ష్మీ విచారణ చేపట్టారు. కాగా, పాఠశాల లేదా జూనియర్ కళాశాల ఆవరణలో జరిగే సంఘటనల పైనే తమకు బాధ్యత ఉంటుందని, విద్యార్థులు దొంగతనంగా లేదా సెలవు అనుమతితో బయటకు వెళ్లిన తర్వాత జరిగే సంఘటనలకు తాము ఎలా బాధ్యులు అవుతామని ఉపాధ్యాయులు అధికారితో వాపోయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా బుధవారం ఉదయం మృతదేహాలను ఉంచి సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రి వద్ద మృతుల తల్లిదండ్రులు, బంధువులు... ఘటనకు ఉపాధ్యాయులే బాధ్యులంటూ ఆందోళన చేపట్టారు. మధ్యాహ్నం వరకు పోస్టుమార్టం జరగకుండా అడ్డుకున్నారు.

వైద్యశాల వద్ద ఆందోళన.. పోలీసుల జోక్యంతో రాజీ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : తమ బిడ్డలు ప్రాణాలు కోల్పోయేందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ఏరియా ఆస్పత్రిలో బుధవారం ఆందోళన చేశారు. అచ్చంపేట గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులు అనిల్‌కుమార్, ఆదినారాయణలు మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కళాశాల అధ్యాపకుల నిర్లక్ష్యంతోనే వారు గురుకులం నుంచి బయటకు వచ్చి ప్రమాదం భారినపడ్డారని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువలకు మద్ధతుగా వివిధ సంఘాల నాయకులు పోస్టుమార్టం జరగకుండా అడ్డుకున్నారు. గ్రామీణ సీఐ కోటేశ్వరరావు, ఎస్సై సురేష్‌లు వచ్చి వారితో చర్చించారు. కళాశాల అధ్యాపకుల్ని పిలిపించి ఉభయులతో మాట్లాడించి రాజీ కుదిరేలా చేశారు. అనంతరం దీనితో విద్యార్థుల మృతదేహాలక శవపరీక్షలు నిర్వహించి వారివారి స్వగ్రామాలను తరలించే ఏర్పాటు చేశారు.

ఏడాదిగా తప్పించుకు తిరుగుతున్న హంతకుని పట్టివేత



ప్రళయకావేరి గోవిందు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: భార్యను హత్య చేసిన కేసులో నేరం రుజువు కాగా కోర్టుకు రాకుండా పరారైన ముద్దాయి ప్రళయకావేరి గోవిందును గవర్నర్‌పేట పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నెల్లూరు జిల్లా ఆంజనేయపురం గ్రామానికి చెందిన ప్రళయకావేరి గోవిందు, సుజాతలు భార్యాభర్తలు. వీరిద్దరూ 2013, నవంబరు 29న విజయవాడకు వచ్చి గవర్నర్‌పేట పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న లాడ్జిలో దిగారు. సుజాత లాడ్జి గదిలో హత్యకు గురై ఉండగా లాడ్జి యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు సుజాత భర్త గోవిందే ఈ హత్య చేసినట్లు గుర్తించారు. ఇతనిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఇతనిపై నేరం రుజువు కావటంతో విజయవాడ న్యాయస్థానం ఏడాది ఇతనికి యావజ్జీవ ఖైదు విధించింది. అయితే తీర్పు రోజున గోవిందు న్యాయస్థానానికి రాలేదు. అప్పటి నుంచి ఇతను కనిపించకపోవటంతో ఇతనిపై న్యాయస్థానం నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన గవర్నర్‌పేట పోలీసులు ఇతని కోసం గాలింపు చేపట్టారు. కృష్ణా జిల్లా జి.కొండూరులో ఉన్నట్లు స్పష్టమైన సమాచారం రావటంతో గవర్నర్‌పేట సీఐ పవన్‌కుమార్ నేతృత్వంలో పోలీసు బృందం అతనిని అరెస్టు చేశారు.

వ్యభిచారం మాటున బ్లాక్ మెయిల్

ఐదుగురు నిందితుల అరెస్టు



నిందితులను చూపుతున్న ఏసీపీ నాయుడు, పక్కన ఎస్సై నరేష్‌కుమార్

గుడివాడ, న్యూస్‌టుడే : వ్యభిచారం మాటున బ్లాక్ మెయిల్ చేస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు ఒకటో పట్టణ సీఐ ఎంవీ దుర్గారావు తెలిపారు. ఈ మేరకు రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణపురం బొగ్గుబజారులో అర్జా ప్రసాద్, అర్జా నాగమణిలు వ్యభిచారం గృహం నిర్వహించడమే కాకుండా విటులను బ్లాక్ మెయిల్ చేసి పెద్ద ఎత్తున సొమ్ము దండుకుంటున్నారన్న ఫిర్యాదు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో రెండో పట్టణ ఎస్సై శ్రీహరిబాబు తన సిబ్బందితో దాడి నిర్వహించి నిర్వాహకులతో పాటు మరో అయిదుగురిని అరెస్టు చేసి ₹ 27 వేలు, వీడియో చిత్రీకరించామని చెబుతున్న మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారని సీఐ వివరించారు. పట్టణంలో సుమారు 70 ఏళ్ల వ్యక్తిని బెదిరించి, వ్యబిచారం చేస్తుండగా వీడియో తీశామని అతనిని బ్లాక్ మెయిల్ చేశారని చెప్పారు. ఆయన పరువు పోతుందనే భయంతో ₹ 30 వేలు ఇచ్చాడని పేర్కొన్నారు. ఇంకా ₹ 50 వేలు ఇవ్వాలని బెదిరించడంతో సదరు వ్యక్తి తమను ఆశ్రయించినట్లు చెప్పారు. దాడిలో నిర్వాహకులతోపాటు బోసెట్టి మంగతాయారు, చల్లా కృష్ణ, కొణతం రవికుమార్, తమ్మిశెట్టి కుమారి, షేక్ ఆషాబేగంలను అరెస్టు చేసినట్లు వివరించారు. అర్జా లీలాకుమార్‌ను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. వ్యభిచారం ముసుగులో బ్లాక్ మెయిల్‌కు గురై ఇంకా ఎవరైనా సొమ్ము పోగొట్టుకొని ఉంటే వెంటనే తమను సంప్రదించాలని సీఐ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి దోషులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై శ్రీహరిబాబు హెచ్‌సీ ఆంజనేయులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో పదేళ్లు జైలుశిక్ష, జరిమానా

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడికి పదేళ్లు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు 1వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి నర్సింగరావు బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... పెదకూరపాడు మండలం కాశిపాడుకు చెందిన గడ్డం రత్తయ్య అనే అతను అదే గ్రామంలో ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లేవాడు. ఆ ఇంటి పక్కనే ఉంటున్న బాలిక (14)ను ప్రేమించానని వివాహం చేసుకుంటానని తెలిపాడు. దీనికి ఆమె కుటుంబ పెద్దలు అంగీకరించ లేదు. దీంతో 2015 నవంబరు 14వ తేదీ సాయంత్రం బాలిక ఇంటిలోకి ప్రవేశించి ఆ సమయంలో ఇంటిలో బాలిక తప్ప ఎవరూ లేకపోవడంతో ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఆమె తన తల్లికి చెప్పడంతో పెదకూరపాడు పోలీసులకు ఫిర్యాదు చేసింది. రత్తయ్యపై పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జిషీటు దాఖలు చేశారు. అతనిపై నేరం రుజువు కావటంతో పదేళ్లు జైలుశిక్ష, రూ. 6వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కట్టా కాళిదాసు ప్రాసిక్యూషన్ నిర్వహించగా, అమరావతి సి.ఐ. టి.మురళీకృష్ణ కేసు దర్యాప్తు జరిపారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT




జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, పక్కనే జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు తదితరులు, విద్యార్థుల నృత్య ప్రదర్శన

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే నిజమైన నివాళి

టంగుటూరి జయంతి కార్యక్రమంలో వక్తలు

సత్యనారాయణపురం, (విజయవాడ) న్యూస్‌టుడే: 2022 నాటికి దేశంలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో మూడోదిగాను 2029 నాటికి ప్రథమ స్థానంలో నిలపాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ఇందుకు రాష్ట్ర ప్రజలంతా సహకరించడమే టంగుటూరి ప్రకాశం పంతులుకు ఇచ్చే నిజమైన నివాళి అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీతనృత్య కళాశాల ప్రాంగణంలో బుధవారం రాత్రి 21మంది స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాటి టంగుటూరికి నేటి చంద్రబాబు నాయుడి పరిపాలన తీరులో దగ్గర సారూప్యం ఉందన్నారు. టంగుటూరి ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా మద్రాసు, హైదరాబాద్‌ల నుంచి పరిపాలించారన్నారు. చంద్రబాబు కూడా నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా హైదరాబాద్, అమరావతిల నుంచి పాలన చేస్తున్నారు. రాష్ట్రంలో రైతుల శ్రేయస్సుకు టంగుటూరి ఎంతో కృషి చేశారని అదేవిధంగా చంద్రబాబునాయుడు కూడా జలవనరుల పెంపునకు ఆనకట్టల నిర్మాణానికి పూనుకున్నారని పేర్కొన్నారు. టంగుటూరి జన్మదినోత్సవాన్ని ఏటా అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రజలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వాతంత్ర్యయోధులు, మహనీయుల జన్మదినోత్సవాల నిర్వహణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రకాశం బ్యారేజి వంటి ఆనకట్టలు రావడానికి ప్రకాశం పంతులు కృషి ఎంతోఉందన్నారు. ఆయన జన్మదినమైన బుధవారం రోజునే గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రకాశం బ్యారేజికి 100 టీఎంసీల నీరు చేరిందన్నారు. జడ్పీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ప్రకాశంపంతులును నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నగర మేయర్ శ్రీధర్, ప్రకాశం పంతులు మనుమడు గోపాల కృష్ణ, పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు, భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు డి.విజయభాస్కర్, తదితరులున్నారు. ఈ సందర్భంగా ఉప్పలూరి మల్లికార్జునశర్మ, రాంపిళ్ల నరసాయమ్మ, యెర్నేని నాగేశ్వరరావు, తదితర 21మంది సమరయోధులను సత్కరించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు: నాట్యాచార్యులు ఘంటసాల పవన్‌కుమార్ శిష్యబృందం ఉయ్యూరు విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు, సింగ్‌నగర్ వివేకానంద పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తికి సంబంధించిన నృత్యాలు. జానపద నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి.



విద్యార్థుల ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టరు లక్ష్మీకాంతం

టంగుటూరికి కలెక్టరు నివాళి

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని నగరంలోని తమ విడిది కార్యాలయంలో బుధవారం టంగుటూరి చిత్రపటానికి కలెక్టరు బి.లక్ష్మీకాంతం నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సుప్రసిద్ధ సమరయోధుడు టంగుటూరి నిరుపేద కుటుంబంలో జన్మించినా, కష్టపడి చదివారని, ముఖ్యమంత్రి పదవి స్థాయికి ఎదిగారని కొనియాడారు. నగరంలోని మాంటిస్సోరి, బిషప్ అజరయ్య పాఠశాలలకు చెందిన విద్యార్థులు టంగుటూరి సేవలను స్మరిస్తూ కలెక్టరు విడిది కార్యాలయం నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకూ చేపట్టిన ప్రదర్శనను కలెక్టరు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి, విజయవాడ ఉపకలెక్టరు ఎస్.హరీష్, తహసీల్దార్ ఆర్.శివరావు, ఉప విద్యాశాఖాధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కేంద్రాన్ని సందర్శించిన రాఘవయ్య



రాఘవయ్య మాస్టారికి కరదీపిక అందిస్తున్న శివనాగిరెడ్డి, పక్కన ధర్మారావు తదితరులు

సత్యనారాయణపురం: నగరంలోని మహలక్ష్మి ఛాంబర్స్ ఆవరణలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అమరావతిని రాష్ట్ర ప్రభుత్వవాస్తు, సాంస్కృతిక సలహాదారు రాఘవయ్య మాస్టారు బుధవారం సందర్శించారు. కల్చరల్ సెంటర్‌లోని ప్రాచీనగ్రంథాలు, రాతప్రతులు, నాణేలు, స్టాంపులు పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం కార్యకలాపాలను సీఈవో శివనాగిరెడ్డి ఆయనకు వివరించారు. అనంతరం రాష్ట్రంలోని ఆలయనిర్మాణాల విషయమై శివనాగిరెడ్డి ఆయనకు వివరించారు. అనంతరం రాష్ట్రంలోని ఆలయ నిర్మాణాల విషయమై శివనాగిరెడ్డితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయనకు సాంస్కృతిక కేంద్ర కరదీపికను అందజేశారు. రాఘవయ్య మాస్టారుతోపాటు కనక దుర్గదేవస్థానం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బడేటిధర్మారావు, గూడపాటి పద్మశేఖర్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 84, రిటైల్ ధర - 99, చికెన్ విత్ స్కిన్ -139, చికెన్ స్కిన్‌లెస్ - 163 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 91, 99, 110 చికెన్ విత్ స్కిన్- 176, చికెన్ స్కిన్‌లెస్- 186

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

26న ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

విజయవాడ సబ్‌కలెక్టరేట్: భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా ఈనెల 26న జిల్లాకు రానున్న ఎం.వెంకయ్యనాయుడుకు ఘనస్వాగతం పలికేందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. వెంకయ్యనాయుడు రాక ఏర్పాట్లపై నగరంలోని ఉపకలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ, 26న ఉదయం ఉప రాష్ట్రపతి దిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని పేర్కొన్నారు. విమానాశ్రయంలో గవర్నరు ఈఎల్. నరసింహన్, సీఎం చంద్రబాబు స్వాగతం పలుకుతారని తెలిపారు. అనంతరం ప్రత్యేక వాహనంలో జన సమూహ మధ్య ఆయన బయల్దేరతారని చెప్పారు. త్రివర్ణ పతాకాలను చేపట్టిన విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామైక్య సంఘాలు విమానాశ్రయం నుంచి నగరంలోని ప్రకాశం బ్యారేజి వరకూ రహదారికి ఇరువైపులా ఉండి, స్వాగతం పలుకుతారని వివరించారు. వీటికి సంబంధించిన ఏర్పాట్లు ఆయా శాఖాధిపతులకు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామైక్య సంఘాల వారు ఆ రోజు ఉదయం 8 గంటల కల్లా వారికి నిర్దేశించిన ప్రదేశాలకు చేరుకోవాలన్నారు. వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులకు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు.

పార్కింగు ప్రదేశాలు ఇవే.. : డీసీపీ కాంతి రాణా మాట్లాడుతూ స్వాగత కార్యక్రమానికి వచ్చే వారి కోసం పార్కింగు ప్రదేశాలను తెలిపారు. వెటర్నరీ కళాశాల, మేథా టవర్స్, కేసరిపల్లి ఆంజనేయ స్వామి ఆలయం, కేసరిపల్లి గ్రామానికి వెళ్లే రహదారులు, బెంజి కంపెనీ పార్కింగు స్థలం, పెట్రోలు బంకు, చైతన్య, నిడమానూరు గ్రామానికి వెళ్లే రహదారులు, దిల్లీ పబ్లిక్ స్కూలు, రామన్ భవన్ ప్రదేశాలు, ఎనికేపాడు వంద అడుగుల రోడ్డులోని లారీల బైలైన్, ఎస్ఆర్‌కే కళాశాల, లారీ పార్కింగు ప్రాంతం, 24 కే కల్యాణ మండపం, రామవరప్పాడు రింగు రోడ్డు, మహానాడు జంక్షన్, ఐటీఐ, నిర్మలా కాన్వెంటు, ఇందిరగాంధీ మున్సిపల్ స్టేడియం, ఎ.కన్వెన్షను, వజ్రా గ్రూపు, బిషప్ అజరయ్య పాఠశాల, స్వరాజ్యమైదానం, పద్మావతి ఘాట్‌లను పార్కింగు ప్రదేశాలుగా గుర్తించినట్టు తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి కార్యక్రమం పూర్తయ్యే వరకూ భారీ వాహనాలను అనుమతించేది లేదన్నారు. జేసీ గంధం చంద్రుడు మాట్లాడుతూ నిర్దేశిత వేళకు చేరుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, డీసీపీ గజరావ్‌భూపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూపర్ న్యూమరీ కోటాలో 229 మందికి ప్రవేశం

నూజివీడు రూరల్: ట్రిపుల్‌ఐటీలో సూపర్ న్యూమరీ కోటాలో 229 మంది విద్యార్థులకు ప్రవేశం లభించినట్లు ప్రవేశాల కన్వీనరు హనుమంతరావు తెలిపారు. బుధవారం నూజివీడు ట్రిపుల్‌ఐటీలో సూపర్ న్యూమరీ, స్పాట్ ప్రవేశాలకు సంబంధించి 337 సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

EENADU SMART DISPLAY

The True Taste of Tradition....
స్వగృహ ఫుడ్స్ Estd:1990
వినాయకచవితి శుభాకాంక్షలు



వినాయకచవితి సందర్భంగా మా కస్టమర్లకు అన్ని విఘ్నాలు తొలిగి, వారి స్వగృహాలలో సిరులు పొంగాలని ఆశిస్తూ...
- ఉండ్రాళ్ళు
- కుడుములు
- చక్కెరపొంగలి
- పులిహోరా
- గారెలు
- పూర్ణాలు
- పాలతాలికలు

Attractive Gift Packs

Swagruha® Foods
Sweets | Savouries | Bakery | Chilly Powders
Pickles | Sugar Free | Cookies | Biscuts
Opp.Stella College, Near Benz Circle, VIJAYAWADA ☎ 0866-6575763 | M.G. Road, VIJAYAWADA ☎ 0866-2475763
Eluru Road, VIJAYAWADA ☎ 0866-6665763 | Arundelpet, GUNTUR ☎ 0863-2235350

ప్రకటన

నా క్లయింటు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, విజయవాడ, రిజిస్టర్డ్ నెం. జి-2286రు వారి తరపున, ప్రెసిడెంట్ శ్రీ టి. హెచ్. మురళీధరరావు మరియు సెక్రటరీ బి.ఎస్.రామచంద్రరావు గార్ల నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా-

ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా సొసైటీ వారి నివేశన స్థలము నందు సొసైటీ వారిచే డోరు నెం. 60-23-7 రుగా గల ఆర్.సి.సి. రూఫ్డ్ గృహమును నిర్మించిన దరిమిలా, సొసైటీ మెంబరు, శ్రీ కంభంపాటి ఉదయాద్రి, తండ్రి (లేటు) నాగభూషణం గారికి ఆగస్టు 1968 సంవత్సరములో ప్రతిఫలంతో కూడిన అలాట్‌మెంట్‌ను చేసియున్నాము. సదరు ఆస్తిని వారి పేరిట రిజిస్ట్రీ చేయవలసియున్నది. వారు సర్వస్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచూ ది.20-10-2003న అన్‌రిజిస్టర్డ్ వీలునామాను వ్రాసి ది. 11-11-2003న పరమపదించినారు. వారి భార్య శ్రీమతి కంభంపాటి కళ్యాణిదేవి గారు ది. 02-12-2006 మరియు వారి 4వ కుమారుడు శ్రీ కంభంపాటి మార్కండేయ వరప్రసాద్ ది. 02-11-2007న పరమపదించినారు. వారి కుమారుడైన శ్రీ కంభంపాటి హనుమాన్ వరప్రసాద్ గారు షెడ్యూలు దాఖలా ఆస్తిని పార్టీషన్ కోరుచూ ఒ.ఎస్.నెం. 270/2011 రుగా మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, విజయవాడ నందు దావా గ్రంధము నడుపగా, సదరు కోర్టు వారు షెడ్యూలు ఆస్తి నందు 1/4 భాగమును శ్రీ కంభంపాటి హనుమాన్ ప్రసాద్‌గారికి, 1/4వ భాగమును శ్రీ కంభంపాటి వెంకట నాగ దుర్గా వరప్రసాద్ గారికి, 1/4వ భాగమును శ్రీ కంభంపాటి హరిహర దుర్గ వరప్రసాద్‌గారికి మరియు మిగిలిన 1/4వ భాగమును జాయింటుగా శ్రీమతి కంభంపాటి శశికళ అలియాస్ అయిత శశికళ, భర్త (లేటు) మార్కండేయ వర ప్రసాద్ మరియు కంభంపాటి శ్రీ ఉదయసాయి రేష్మ గార్ల పేరిట ప్రిలిమినరీ డిక్రీ ఆర్డరును ది. 16-02-2016న జారీచేసియున్నారు. పైన ఉదహరించిన వ్యక్తులను జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసరు, కృష్ణా మచిలీపట్నం, వారు జారీచేసిన సర్టిఫికేట్ ఆర్.సి.నెం. 1673/2017/డిచ తేది. 12-05-2017 ప్రకారం పైన ఉదహరించిన వ్యక్తులను శ్రీ కంభంపాటి (లేటు) ఉదయాద్రి వారసులుగా గుర్తించి సంస్థ నియమావళికి లోబడి సొసైటీ నందు మెంబర్లుగా చేర్చుకొనడమైనది. పైన వివరించిన విధంగా సదరు వ్యక్తుల పేరిట సొసైటీ వారిచే షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిస్ట్రీ చేయుటకు సంసిద్ధులైయున్నారు. సదరు విషయమై ఎవర్కైననూ, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిమ్‌లు గానీ, మరియే ఇతర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిస్ట్రరీ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరడమైనది. సదరు గడువు తేదీ లోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిమ్‌లు గానీ రానియెడల నా క్లయింటు సొసైటీ షెడ్యూలు దాఖలా ఆస్తిని పైన ఉదహరించిన వ్యక్తుల పేరిట రిజిస్ట్రీ చేయగలరు. తదుపరి వచ్చు క్లెయిమ్‌లు నా క్లయింటు సొసైటీని ఏవిధంగాను బైండు చేయజాలవు.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ సిటి, సిద్ధార్థ నగర్, ఎస్.బి.ఐ. కాలనీ నెం.1, ప్లాట్ నెం. 7రు, డోరు నెం. 60-23-7రు దాఖలా చ॥గ॥ 326-00లు లేక చ॥మీ॥ 272-58 ర్లు దాఖలా నివేశన స్థలము మరియు అందలి ఆర్.సి.సి. రూఫ్డ్‌గాగల భవనమునకు **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం. 11, పొట్లూరి శ్రీనివాసరావు గారి ఆస్తి, **దక్షిణం:** ప్లాటు నెం.8, ఎస్.నారాయణరావు గారి ఆస్తి, **పడమర:** మునిసిపల్ రోడ్డు, **ఉత్తరం:** ప్లాటు నెం. 6, ఆర్.ఎల్.ఆర్.వి.ప్రసాద్‌రావు గారి ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 326-00లు లేక చ॥మీ॥ 272-58ర్లు దాఖలా నివేశన స్థలము మరియు అందలి ఆర్.సి.సి.రూఫ్డ్‌గాగల భవనము మరియు యావత్తుతో సహా.

ధారా సత్యనారాయణ, M.Com., LL.M., (Ph.D), న్యాయవాది,
విజయవాడ, డోరు నెం. 27-23-232/5, గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520 002
తేది: 24-07-2017 Cell No: 94403 20435, Phone No: 0866-2573736

సిటి కేన్సర్ సెంటర్
చలసానివెంకటకృష్ణయ్యవీధి, సూర్యారావుపేట, విజయవాడ-2.
Ph : 0866 - 2436661, 2432180, 9885260759
ట్యూమర్ బోర్డ్ క్లినిక్స్ ప్రతి శనివారం 6 - 8 PM
డా॥ M. గోపీచంద్, M.S.,M.Ch., D.N.B., Surgical Oncologist
డా॥ M. విక్రాంత్, M.S., D.N.B., Surgical Oncologist
డా॥ J. పవన్‌కుమార్‌రెడ్డి, M.D., R.T.
డా॥ G. రంగరామన్, M.D., D.M.
నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతి పెద్ద క్యాన్సర్ వైద్యబృందం గల హాస్పిటల్

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

గన్నవరం

నేడు 'మీఇంటికి-మీభూమి'

బాపులపాడు, కొయ్యూరు (హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మీ భూమి- మీఇంటికి కార్యక్రమంలో భాగంగా గురువారం బాపులపాడు, కొయ్యూరులలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. ఉదయం బాపులపాడులో, మధ్యాహ్నం కొయ్యూరులో సభలు ఉంటాయని చెప్పారు.

వరిలో ఆకుముడత తెగులు

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : వరి పంటలో ఆకుముడత తెగులు ఉందని, రైతులు నివారణ చర్యలు తీసుకోవాలని ఏఈవో విజయకుమార్, ఎంపీఈవో జి.రాజ్యలక్ష్మి వివరించారు. నున్నలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి పంటను పరిశీలించారు. రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటు

పటమట, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ రహదారులపై ఉన్న ఆసుపత్రులను ట్రామాకేర్ సెంటర్లుగా అభివృద్ధి చేసి, ఆర్థోపెడిక్ చికిత్సా సౌకర్యాలను కల్పిస్తామని మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. కృష్ణా జిల్లా లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో బాపులపాడు మండలం అంపాపురంలో నిర్వహిస్తున్న మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చి సెంటర్‌లో భారీ వాహనాల డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన డ్రైవర్లకు బుధవారం ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. మంత్రి మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలని, రెప్పపాటులో జరిగే ప్రమాదాల వల్ల మనిషి జీవితానికి తీరని నష్టం వాటిల్లుతుందని అన్నారు. అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకొని వాహనం నడపాలని కోరారు. రోడ్డు భద్రతను పాటించాలని సూచించారు. మంత్రి నుంచి సర్టిఫికెట్లు అందుకున్న వారిలో త్రిపుర రాష్ట్రానికి చెందిన డ్రైవర్లు కూడా ఉన్నారు. లారీ యజమానుల సంఘ సీనియర్ నాయకులు పీఎస్‌వీ ప్రసాదరావు, అడుసుమిల్లి జితేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం

కేసరపల్లి(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : గన్నవరం మండలం కేసరపల్లి శివారు వి.ఎన్.పురంలో మురుగు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక అంచనాలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే వంశీమోహన్ అధికారులకు సూచించారు. గ్రామంలో మురుగు నిలిచి అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఆయన బుధవారం గ్రామాన్ని సందర్శించారు. సమస్య తాత్కాలిక పరిష్కారానికి సొంత నిధులు కేటాయించి పనులకు ఆదేశించారు. శాశ్వత ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామీణ నీటి పారుదల, పారిశుద్ధ్య శాఖ ఇంజనీరుకు విజ్ఞప్తి చేశారు.

లయన్స్‌క్లబ్ గ్లోబల్ అధ్యక్షుడిగా రంగారావు



హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : లయన్స్‌క్లబ్ ఆఫ్ హనుమాన్‌జంక్షన్ గ్లోబల్ అధ్యక్షుడిగా తాడి రంగారావును ఎంపిక చేసినట్లు జిల్లా లయన్స్ కార్యవర్గ సభ్యుడు పుట్టగుంట సతీష్ కుమార్ తెలిపారు. క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈ నెల 25వ తేదీన నిర్వహిస్తారు.

పల్లె కబుర్లు

రేమల్లె(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం): రేమల్లె గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం సాగునీటి సంఘం సమీక్షా సమావేశం నిర్వహించారు. కాల్వ పనులు, ఆయకట్టు, పంటల ప్రణాళిక తదితర విషయాల గురించి చర్చించారు. నీటి సంఘం అధ్యక్షుడు చల్లగుళ్ల లోకేశ్వరరావు, సర్పంచి తొమ్మండ్రు శేఖర్, ఏవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

✧ **వీరవల్లి(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం):** వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళుతున్న ఉపాధ్యాయులుకు బుధవారం వీడ్కోలు, అభినందన సభ నిర్వహించారు. సర్పంచి నందమూరి కృష్ణప్రసాద్, ప్రధానోపాధ్యాయులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

✧ **ఉమామహేశ్వరపురం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం) :** ఉమామహేశ్వరపురం ప్రత్యేక శిక్షణా కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు బుధవారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. మొత్తం 16 మందికి ఫిజియోథెరపిస్టు శాంతి ఆధ్వర్యంలో శిక్షణనిచ్చారు. ఐఈఆర్టీ ఉపాధ్యాయులు నాగమణి, సుశీల పాల్గొన్నారు.

✧ **రంగయ్యప్పారావుపేట(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం):** ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గురువారం రంగయ్యప్పారావుపేటలో పర్యటించనున్నారు. నూతనంగా నిర్మించిన తాగునీటి బోరును, పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని సర్పంచి నన్నపనేని సరోజినీ తెలిపారు.

లోపం ఎక్కడ?

వీడని విషజ్వరాలు ☛ పెరుగుతున్న బాధితులు



ఇంటికొకరు ఇలా మంచానికే పరిమితం

కోడూరుపాడు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : కోడూరుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో విష జ్వరాల తీవ్రత ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా బాధితుల సంఖ్య ఎక్కువగా ఉన్న ఉమామహేశ్వరపురంలో ఇప్పటికీ విష జ్వరాల బారిన పడిన వారి సంఖ్య భారీగానే ఉంది. ప్రస్తుతం 40 మంది వరకు చికిత్స పొందుతున్నారు. అసలిక్కడ జ్వరాలు ఎందుకు ప్రబలుతున్నాయి, నివారణ చర్యలేమిటి అనేదానిపై యంత్రాంగం అంతగా శ్రద్ధ వహించడంలేదు. నెల క్రితం పెద్ద సంఖ్యలో బాధితులు ఆసుపత్రుల్లో చేరడం, ఇందులో కొందరికి డెంగీ లక్షణాలు కన్పించడం చర్చనీయాంశమైన సంగతి తెల్సిందే. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ఇక్కడ నివారణా చర్యలకు ఉపక్రమించారు. ప్రభావం తగ్గినట్టే కన్పించినా, తాజాగా జ్వర పీడితుల సంఖ్య ఎక్కువైంది.

కొత్త కాలనీలో : ఉమామహేశ్వరపురం కొత్త కాలనీలో ప్రస్తుతం జ్వర బాధితుల సంఖ్య అధికంగా ఉంది. ఇంటికి ఒకరిద్దరు చొప్పున మంచాన పడ్డారు. నీరసం, కీళ్ల నొప్పులు అధికంగా ఉంటున్నాయనేది బాధితుల కథనం. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితి తమదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళితే సాధారణ జ్వర మాత్రలు ఇచ్చి సరిపెడుతున్నారని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమకెలాంటి ఉపశమనం లభించడంలేదంటున్నారు.

మెరుగవ్వని పారిశుద్ధ్యం : గత నెలలో జ్వరాల తీవ్రత నేపథ్యంలో పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టారు. కానీ ఇవి తాత్కాలికంగానే మారాయి. ప్రధానంగా మురుగు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేదు. నివాసాల చెంతనే మురుగు స్తంభించిపోతోంది. చెత్త, చెదారం రోజుల తరబడి బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోతోంది. దోమల వ్యాప్తి విపరీతంగా ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

భయాందోళనలు : గతంలో నలుగురు డెంగీ లక్షణాలతో చికిత్స పొంది బ్రతుకు జీవుడా అని బయటపడటం, తాజాగా పొరుగునే ఉన్న వీరవల్లిలో ఓ ఉపాధ్యాయురాలు విషజ్వరం కారణంగానే చనిపోవడంతో గ్రామంలో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పైగా కొత్త కాలనీకి ఆనుకుని ఉన్న ఓ పరిశ్రమ నుంచి వెలువడే రసాయనాల ప్రభావం అంటువ్యాధులు ప్రబలడానికి కారణంగా అనుమానిస్తున్నారు.

అధికారులు ఏమంటున్నారంటే

జ్వరాల తీవ్రత, పరిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శి బీఎస్సార్ ఆంజనేయుల్ని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. . గ్రామంలో జ్వర బాధితుల సంఖ్య ఉన్నమాట వాస్తవమేనన్నారు. అన్నిచోట్ల మాదిరిగానే సాధారణ జ్వరాలు సోకాయన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా విషయంలో అప్రమత్తంగానే ఉన్నామన్నారు. పక్కా కాల్వలు కాకపోవడంతో రోజుల వ్యవధిలోనే పూడిపోయి మురుగు ప్రవాహానికి కొంత ఆటంకం ఏర్పడుతుందన్నారు. వైద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జ్వరాల తీవ్రత అంతగా లేదన్నారు. పారిశుద్ధ్య చర్యలు తీసుకున్నామన్నారు. బ్లీచింగ్ చల్లించామని, దోమల నివారణకు మందులు చల్లినట్లు చెప్పారు.



గ్రామంలో బురదగా మారిన అంతర్గత రహదారి



పరిశ్రమ నుంచి వెలువడిన వ్యర్థ జలాలు

ప్రకాశం జీవితం ఆదర్శప్రాయం



నివాళి అర్పిస్తున్న సంఘం నేతలు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని గన్నవరం బ్రాహ్మణపరిషత్ అధ్యక్షుడు పన్యారం విష్ణుమూర్తి అన్నారు. ఆంధ్రకేసరి ప్రకాశం జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిషత్ ఉపాధ్యక్షులు ముక్తేవి రామకృష్ణ, కార్యదర్శి కోసూరు సుబ్రహ్మణ్యేశ్వరరావు, శనగవరపు వేంకటేశ్వరశర్మ, నండేరి మృత్యుంజయశర్మ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఆసరాగా ఉండాలి

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : సమాజంలోని నిరుపేదలు, ఆపన్నులకు ఆసరాగా నిలవడం మానవధర్మమని రెవరెండ్ బ్రదర్ పౌలురాజ్ అన్నారు. పేదవిద్యార్థులు వృద్ధులను ఆదుకొనేందుకు సెయింట్ జాన్స్ విద్యాసంస్థల్లో కొత్తగా జీవనరేఖ అనే కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం గన్నవరంలోని పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. 67మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఏడాది 117మందిని, ఆ తర్వాత ఏడాది 217మందిని దత్తత తీసుకుంటామన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ముగిసిన వార్షికోత్సవ పూజలు



పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : ఎనికేపాడు కేవీఆర్ కాలనీలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలు బుధవారం ముగిశాయి. బాబాకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజా మాట్లాడుతూ.. రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో కలసిమెలసి మెలగాలని కోరుతూ పూజలు చేసినట్లు చెప్పారు. సుమారు 500 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

హమ్మయ్యా.. పుస్తకాలు వచ్చేశాయి

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు చేరాల్సిన పాఠ్య పుస్తకాలు ఎట్టకేలకు సమకూరాయి. మండల వ్యాప్తంగా మొత్తం 28,900 పుస్తకాలు అవసరమని అధికారులు నివేదిక ఇచ్చారు. విద్యా సంవత్సరం ఆరంభమైన జూన్ నెలలో మొదటి విడతగా 14 వేల పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మరో 14 వేలు వచ్చాయి. మిగతా 900కు గాను బుధవారం 800 పుస్తకాలను అందజేశారు. మరో వంద పుస్తకాలు వస్తే 100 శాతం పంపిణీ పూర్తవుతుందని ఎంఈవో కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 35320, 91775 35318, 80080 01732
ప్రతిరోజు ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

గన్నవరం

ఉత్సవాలకు అనుమతి ఉండాలి

ఉంగుటూరు, న్యూస్‌టుడే : వినాయక విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్సై సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్సవ కమిటీ సభ్యులు అగ్నిమాపక, విద్యుత్తు, పోలీసు శాఖ అధికారుల అనుమతి పొందాలన్నారు. లేదంటే చర్యలు తప్పవన్నారు. ఇప్పటి వరకు మండలంలో 15 గ్రామాల వారు దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు.



అర్హులకే స్వయం ఉపాధి రుణాలు



బారులు తీరిన అభ్యర్థులు

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న స్వయం ఉపాధి రుణాలు అర్హులకే కేటాయిస్తామని ఎంపీపీ తుమ్మల కోమలి పేర్కొన్నారు. రుణాల మంజూరు ప్రక్రియలో భాగంగా బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించారు. ఎస్‌బీఐ హనుమాన్‌జంక్షన్, ఆరుగొలను, కానుమోలు సిండికేట్ బ్యాంకు, గొల్లపల్లి ఇండియన్ బ్యాంకు శాఖల పరిధిలోని అభ్యర్థులకు తొలిరోజు ముఖాముఖి ఏర్పాటు చేశారు. మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మొత్తం 688 మంది హాజరైనట్లు సమాచారం. ఎంపీపీతోపాటు ఎంపీడీవో కేశవరెడ్డి, ఈవోపీఆర్డీ వెంకటరమణ తదితరులు అభ్యర్థుల వివరాలు, వారు స్థాపించదల్చుకున్న యూనిట్ల వివరాలను తెలుసుకున్నారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు : మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ముఖాముఖి నిర్వహించారు. మొత్తం 952 మంది దరఖాస్తు చేసుకోగా 531 మంది హాజరైనట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. ఎంపీపీ గుదె ఇందిర, వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం, పలు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: అభ్యర్థుల వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత



తాము తయారుచేసిన మట్టి వినాయక ప్రతిమలతో మహిళలు

సూరంపల్లి(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యతగా స్వీకరించాలని సూరంపల్లి పారిశ్రామికవాడలోని ఎలీప్ సంస్థ అధ్యక్షురాలు రమాదేవి అన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ఎకో ఫ్రెండ్లీ గణపతుల ప్రతిమల తయారీపై బుధవారం అక్కడ మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మట్టి, పూలు, ఆకులు, కూరగాయలు, పండ్లు, గింజలు, పసుపు, కుంకుమ వంటి సహజ సిద్ధమైన పదార్థాలతో మహిళలు వివిధ రకాల గణపతులను తయారుచేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉత్పత్తులు, ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులకు ఉన్న బేధాన్ని రమాదేవి వివరించారు. పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పారిశ్రామికవాడ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి



'ఫిదా' సినిమా పాటకు నృత్యాభినయం..

ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : ఎనికేపాడులోని విజయ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ ఫర్ ఉమెన్ కళాశాలలో బుధవారం నిర్వహించిన స్వాగతోత్సవ కార్యక్రమం వేడుకగా సాగింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థినులు.. జూనియర్లకు హృదయపూర్వక స్వాగతం పలికారు. కళాశాల కార్యదర్శి బోయపాటి శ్రీకృష్ణ మాట్లాడుతూ.. మహిళలు ఉపాధి కోసం ఎదురు చూసే స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పట్టువిడవకుండా విజయం కోసం చివరి వరకు పోరాడి సాధించాలని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్బయ్య మాట్లాడుతూ.. జూనియర్లు, సీనియర్లు పాలు నీళ్లలా కలసి ఉంటూ చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన నృత్యాలు, నాటకాలు, తదితర కార్యక్రమాలతో అలరించారు. అభినయంతో ఆకట్టుకున్నారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడిని ఆవిష్కరిద్దాం



ఈ నెల 25న వినాయక చవితి. ఈ పండుగకు పర్యావరణ హిత గణపతి విగ్రహాలను వినియోగిద్దాం. మట్టి, కూరగాయలు, వివిధ రకాల ఫలాలు, మిఠాయిలు తదితర తినుబండారాలతోపాటు మట్టిలో సులభంగా కలిసిపోయే గుణాలు గల పదార్థాలతో మట్టి ప్రతిమల్ని తయారు చేయొచ్చు. బొజ్జగణపయ్యతోపాటు తల్లిదండ్రులైన శివపార్వతులతో కలిసి ఉన్న ఆది దేవుని రూపాలను చిత్రలేఖనం ద్వారా ఆవిష్కరించొచ్చు. ఇలా విద్యార్థులు, పిల్లలు తయారు చేసిన గణపతి బొమ్మలు, గీసిన చిత్రాలను 'ఈనాడు'లో ప్రచురించదలిచాం. మీరు చేయాల్సిందల్లా మీరు సృజనాత్మకంగా తయారు చేసిన ప్రతిమ, గీసిన చిత్రాలను మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈ కింది పేర్కొన్న వాట్సప్ సంఖ్యకు పంపడమే. వాటిలో విభిన్నమైన వాటిని ఎంపిక చేసుకొని ప్రచురిస్తాం.

\- న్యూస్‌టుడే,
హనుమాన్‌జంక్షన్ గ్రామీణం

98486 27585

పప్పు ధాన్యాలతో చేసిన గణపతి





చింతల సంధ్య,
కొత్తపల్లి,
బాపులపాడు మండలం

పత్ర వినాయకుడు



కృత్తివెంటి శ్రేయస్రవి,
గన్నవరం

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

గన్నవరం, న్యూస్‌టుడే : పర్యావరణానికి మేలు చేసే మట్టి వినాయక ప్రతిమలను అందరూ ఆదరించాలని ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ సూచించారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో కార్యకర్తలకు మట్టి వినాయక ప్రతిమలను ఆయన పంపిణీ చేశారు. దేవరపల్లి కోటేశ్వరరావు, నల్లూరి వెంకటేశ్వరరావు, సొంగా నరేంద్ర, సీమయ్య తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఎమ్మార్ టీకాలు

ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : తట్టు, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నిర్మూలనకు 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఎమ్మార్ టీకాలు వేయించాలని సెంట్‌పాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనీల్ అన్నారు. గూడవల్లి, కంకిపాడు సెక్టార్ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్ టీకా వేసే ప్రక్రియను ఎనికేపాడులో ప్రారంభించారు. పాఠశాలలో 253 పిల్లలకు గాను 239 మందికి టీకాలు వేశారని తెలిపారు. డాక్టర్ మంజూషా, ఆరోగ్య పరివేక్షకులు రాఘవేంద్రరావు, ఏఎంఎంలు లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారితకు విద్యాభ్యాసమే తొలిమెట్టు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : సమాజంలోని వివిధ రంగాల్లో మగవారితో సమానంగా మహిళలు ఎదగడానికి విద్యాభ్యాసమే తొలిమెట్టని విశ్రాంత ప్రిన్సిపాల్ చదలవాడ విజయలక్ష్మి అన్నారు. స్థానిక వీకేఆర్ కళాశాలలో బుధవారం మహిళా సాధికారితపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పురుషులతో పోల్చినపుడు మహిళల విద్యకు ఈనాటికీ ఆటంకాలు ఎదురవుతున్నాయని చెప్పారు. గతంతో పోల్చినపుడు అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు. కళాశాల ఏడీ డా. కొడాలి రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఇదే కళాశాలలో చదివి వృత్తిలో, జీవితంలోనూ ఉన్నత స్థాయికి ఎదిగిన విజయలక్ష్మిని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అనంతరం విజయలక్ష్మిని సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విజయలక్ష్మిని సన్మానిస్తున్న విద్యార్థులు

దిద్దు 'బాట'!

అంపాపురం రహదారి పనులు షురూ



కల్వర్టు వద్ద మట్టిని తొలగించి తారు వేసిన దృశ్యం

అంపాపురం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రారంభించకుండానే అధ్వానంగా మారిన అంపాపురం-బండారుగూడెం రహదారిని చక్కదిద్దేందుకు అధికారులు, గుత్తేదారు చర్యలు చేపట్టారు. 'వ్యయం కోటి.. నాణ్యత ఓటి' శీర్షికన ఈ నెల 21న 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి వీరు స్పందించారు. కల్వర్టుల వద్ద పేరుకుపోయిన మట్టిని తొలగించి తారుతో నిర్మించారు. దీంతోపాటు రహదారి కుంగిపోయి, బీటలు వారిన చోట పునర్నిర్మాణానికి వీలుగా కార్యాచరణ ప్రారంభించారు. గుత్తేదారు లోకేశ్వరరావు 'న్యూస్‌టుడే' తో మాట్లాడుతూ.. రహదారి నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని, కల్వర్టులున్న చోట కుంగిపోతుందనే బి.టి వేయలేదన్నారు. అంచుల్లో మట్టి రబ్బీసుకు బదులు మట్టి వేసేందుకు అధికారులే అనుమతినిచ్చారన్నారు. రహదారి మొత్తాన్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా రాకపోకలకు వీలుగా సిద్ధం చేస్తామన్నారు.

స్పందనకు వందనం



రహదారిపై రోలింగ్ చేస్తున్న దృశ్యం



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

వసతిగృహంలో
వంట ఎందుకు చేయలేదు
వేమూరు బీసీ హాస్టల్‌లో విచారణ

ఈనాడు కథనానికి స్పందన

వేమూరు, న్యూస్‌టుడే: వసతిగృహంలో భోజనం చేయాల్సిన విద్యార్థులు బయటకు వెళ్లి చేయటమేమిటని సహాయ బీసీ సంక్షేమాధికారి రవికుమార్ వసతిగృహం సంక్షేమాధికారిణి దుర్గాదేవిని నిలదీశారు. ఈనెల 21న ఈనాడులో ప్రచురితమైన 'బిర్యానీ... కహానీ' అనే కథనంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం వేమూరు బీసీ బాలికల వసతిగృహంలో ఆయన విచారణ చేపట్టారు. అసలు వసతిగృహంలో వంట ఎందుకు తయారు చేయలేదని ప్రశ్నించారు. వసతిగృహం విద్యార్థినులు బడికి, సెలవుపై ఇంటికి వెళ్లటం మినహా బయటకు పంపకూడదని సూచించారు. సిబ్బంది నుంచి, విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు. సేకరించిన వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన వివరించారు.



వసతిగృహంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారి రవికుమార్

ఆహార కల్తీలపై నిరంతరం దాడులు జరపాలి

గురునానక్‌నగర్(కరెన్సీనగర్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో జరుగుతున్న ఆహార పదార్థాల కల్తీలను అరికట్టేందుకు దాడుల ప్రక్రియ నిరంతరం జరపాలని ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్(ఏఐసీపీవో) రాష్ట్ర అధ్యక్షుడు సురేష్.కె డిమాండ్ చేశారు. బుధవారం గురునానక్ నగర్‌లోని విజయ్‌నగర్ కాలనీలోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ నెల 19, 20 తేదీల్లో ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో జరిగిన జాతీయ శిక్షణ తరగతుల అంశాలను వివరించారు. ఈ తరగతులకు అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరైనారని, దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. పెట్రోలు, డీజిల్ వంట నిత్యావసర వస్తువులను జీఎస్‌టీ చట్టం పరిధిలోకి తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ త్వరలోనే దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఓ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆహార పదార్థాల తయారీలో సరైన నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదని, అలాగే ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజుల విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు దీనికి అడ్డుకట్ట వేయాలన్నారు. ఆయనతో పాటు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్రోతు సత్యన్నారాయణ పాల్గొన్నారు.

తుది దశకు బైపీసీ స్ట్రీమ్ కోర్సుల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్‌ను పర్యవేక్షిస్తున్న రిజిస్ట్రార్ డాక్టరు టి.వి.సత్యనారాయణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: వ్యవసాయ, అనుబంధ రంగ బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు బీఎస్సీ స్ట్రీమ్ కోర్సుల కౌన్సెలింగ్ తుది దశకు చేరింది. ఈ నెల 17న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం ఫాం ఆడిటోరియంలో కౌన్సెలింగ్‌ను ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం, డాక్టరు వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రారంభించాయి. బుధవారం రాత్రి వరకు కూడా కౌన్సెలింగ్ కొనసాగింది. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టరు టి.వి.సత్యనారాయణ హాజరై జరుగుతున్న తీరును పరిశీలించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు షెడ్యూల్డ్ తెగలు అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించగా బీవీఎస్సీలో 11, వ్యవసాయ విద్య బీఎస్సీలో 31, ఉద్యాన బీఎస్సీలో 15, బీఎఫ్ఎస్సీలో 1, బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ)లో 1 మొత్తం 59 మంది అభ్యర్థులు ప్రవేశాలు పొందారు. మధ్యాహ్నం నుంచి షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు ప్రారంభించారు. రాత్రి వరకు నిర్వహించి షెడ్యూల్ ప్రకారం ముగించనున్నట్లు రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టరు శివశంకర్ తెలిపారు. మొత్తం 1187 సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియలో మూడు విశ్వవిద్యాలయాల పరీక్షల నియంత్రణ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.



దర్యాప్తులో కీలకంగా ఆధునిక పరిజ్ఞానం
కేసుల గుట్టు విప్పుతున్న పోలీసులు

- చిలకలూరిపేట, న్యూస్‌టుడే

సాంకేతిక దన్ను!

ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి ఆధారాలు దొరక్కుండా నేరస్థులు కేసుల నుంచి తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో వారు ఎత్తులను చిత్తుచేస్తున్నారు. కేసుల దర్యాప్తులో ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నేరస్థులను కటకటాల వెనక్కి నెడుతున్నారు. ఇటీవల జిల్లాలో సంచలనం సృష్టించిన భట్టిప్రోలు బాలిక కిడ్నాప్ కేసులో పోలీసులు సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా దేశసరిహద్దుల్లో ఉన్న బాలికను తల్లిఒడికి చేర్చారు. పలు దొంగతనాలు, హత్య కేసుల్లో సెల్‌ట్రాకింగ్ ఆధారంగా నేరస్థులను గుర్తించారు. ఇప్పుడు వాట్సాప్, ఫేస్‌బుక్, ఆధార్ వివరాల ఆధారంగా నిందితుల పూర్వోపరాలను గుర్తించి కేసుల దర్యాప్తును చురుగ్గా సాగిస్తున్నారు. జిల్లాలో పలు కేసుల్లో పోలీసులు ఆధునిక పరిజ్ఞానంతో కేసులను తేల్చారు.

ఆ కథలేంటో చదవండి...

వాట్సాప్‌తో మృతుని ఆచూకీ

సత్తెనపల్లికి చెందిన ఓ వృద్ధుడు పని నిమిత్తం జిల్లా కేంద్రం గుంటూరుకు వచ్చాడు. అనుకోని విధంగా రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు.. చనిపోయింది ఎవరనేది తొలుత తెలియలేదు. గుర్తుతెలియని మృతదేహంగా పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుని జేబుని పరిశీలించగా ఓ ఫోన్ నెంబరు కనిపించింది.. ఆ నెంబరుకు ఫోన్ చేసి చనిపోయిన వ్యక్తి వివరాలు రాబట్టే ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. అప్పుడు కాస్త తెలివిగా ఆలోచించి మృతదేహం ఫొటో తీసి వాట్సాప్‌లో పంపించారు. ఫొటో చూసిన వెంటనే మా వీధిలో వ్యక్తేనని, వెంటనే వారి బంధువులకు సమాచారం ఇస్తానని చెప్పాడు. వెంటనే మృతుని కుటుంబసభ్యులు పోలీసులకు ఫోన్ చేసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సకాలంలో అయిన వారికి సమాచారం అందించడానికి, పోలీసుల పని సులువవడానికి వాట్సాప్ ఎంతో దోహదం చేసినట్లయింది.

సరిహద్దుల వరకు వెంటాడిన సెల్‌ఫోన్..

భట్టిప్రోలులో ఓ బాలికను స్థానిక ఆటోడ్రైవర్ నాగరాజు అపహరించాడు. అతడు గతంలో సైన్యంలో పని చేసిన అనుభవంతో ఆ బాలికను తీసుకొని జమ్ముకశ్మీర్ వెళ్లాడు. పోలీసులకు చిక్కకుండా పాకిస్తాన్ సరిహద్దుల్లోని మారుమూల ప్రాంతంలో బస చేశారు. నిందితుడు తెలివిగా తన దగ్గరున్న సెల్‌ఫోన్ సిమ్‌కార్డులు మారుస్తూ కొన్నాళ్లు తప్పించుకు తిరిగాడు.. ఎట్టకేలకు పోలీసులు సెల్‌ఫోన్ ఈఎంఐడీ(తయారీ నెంబరు) ఆధారంగా సిమ్‌కార్డులు మార్చినా అతడిని గుర్తించగలిగారు. సైన్యం సహకారంతో వెంటనే అతన్ని పట్టుకున్నారు. బాలికను తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. రాష్ట్రం నుంచి దేశ సరిహద్దులు వరకు వెళ్లినా గాని ఆధునిక పరిజ్ఞానంతో పోలీసులు నిందితుడిని పట్టుకోగలిగారు.



హంతకులను పట్టించిన 'ఆధార్'

నరసరావుపేట పట్టణ శివార్లలో తల లేకుండా మొండెంతో ఉన్న మృతదేహం బయటపడింది.. అత్యంత కిరాతకంగా హత్య చేయడంతో పోలీసులు అసలు చనిపోయింది ఎవరనేది పెను సవాలుగా మారింది.. తీవ్రంగా ఆలోచించిన పోలీసులు ఎట్టకేలకు మృతుని ఆధార్ యంత్రం సాయంతో మృతుని వివరాలు వెల్లడయ్యాయి. చనిపోయిన వ్యక్తి వివరాలు తెలియడంతో పోలీసులు చురుగ్గా దర్యాప్తు చేపట్టారు. అతని శత్రువుల వివరాలు తెలుసుకొని శోధించి మొత్తం మీద నిందితులను తెలుసుకోగలిగారు. హత్య కేసు దర్యాప్తునకు ఆధార్ మార్గం చూపిందని చెప్పాలి.

అక్రమార్కులకు కటకటాలు

ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగులను నుంచి డబ్బులు వసూలు చేసే ఓ ముఠా ఆగడాలని గుంటూరు పోలీసులు అడ్డుకున్నారు. నిందితులని కటకటాల వెనక్కి పంపించారు. బహుళ జాతిసంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఓ ముఠా ఫేస్‌బుక్ ద్వారా నిరుద్యోగులను ఆకర్షించే ప్రయత్నం చేసింది.. విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నమ్మబలికింది.. అయితే ట్రైనింగ్ కింద కొంత నగదు చెల్లించాల్సి ఉంటుందని, అంతా ఆన్‌లైన్ ద్వారానే ఇంటర్వ్యూలు జరుగుతాయని నమ్మబలికింది. కొంతమంది డబ్బులు చెల్లించినా గాని ఎలాంటి స్పందన లేదు. బాధితులు సమీప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఫేస్‌బుక్ ఖాతా వివరాలను సూక్ష్మ పరిశీలన జరిపి అసలు నిందితులను పట్టుకున్నారు.

వచ్చే నెల 13న నదుల పరిరక్షణపై సదస్సు



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఈశా ఫౌండేషన్ సభ్యులు

పటమట(విజయవాడ), న్యూస్‌టుడే: కుంచించుకుపోతున్న నదులను సంరక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా సెప్టెంబరు 13వ తేదీన విజయవాడలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈశా ఫౌండేషన్ విజయవాడ అధికార ప్రతినిధి వి.జోగులాంబ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం విజయవాడలోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు, ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ కన్యాకుమారి నుంచి కాశ్మీరం దాకా 16 రాష్ట్రాల మీదుగా స్వయంగా కారు నడుపుకుంటూ ర్యాలీలో పాల్గొంటారన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 21 ప్రధాన నగరాల్లో ముఖ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నదుల పరిరక్షణ ఉద్యమానికి తమ సహకారం అందిస్తామని, ఉద్యమంలో పాల్గొంటామని సీఎం చంద్రబాబు నాయుడుతో సహా పదమూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ అంగీకారం తెలిపాయన్నారు. ఈ ర్యాలీని కొయంబత్తూరులో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ సెప్టెంబరు 3న లాంఛనంగా ప్రారంభిస్తారని, అక్టోబరు 2న ర్యాలీ ముగుస్తుందన్నారు. పర్యావరణ, న్యాయశాస్త్ర నిపుణులతో కూడిన బృందం ఒక సమగ్ర విధానాన్ని రూపొందించే పనిలో నిమగ్నమై ఉందన్నారు. ఈ పాలసీలో మన నదులను పునరుజ్జీవం చేసేందుకు, నదులకు ఇరుపక్కల కనీసం ఒక కిలోమీటరు మేర ప్రభుత్వ భూముల్లో అడువులు, వ్యవసాయ భూముల్లో పండ్ల తోటలు పెంచే ప్రతిపాదనలు చేస్తున్నట్లు వివరించారు. ఈశా ఫౌండేషన్ సలహా మేరకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నర్మదా నదిని పరిరక్షించేందుకు ప్రజల్లో అవగాహన తీసుకొచ్చి నదుల గట్టున మొక్కలు నాటేందుకు ఒక ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పారు. 50 కోట్ల మొక్కలు నాటి గోదావరి నది పరిరక్షించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో ఈశా ఫౌండేషన్ 2017, జులై 1న అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా 80009 80009 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా నదుల పరిరక్షణకు ఒక సమగ్ర పాలసీని రూపొందించేందుకు కోట్లాది మంది ప్రజల సహకారాన్ని ఈశా ఫౌండేషన్ పొందుతోందన్నారు. సమావేశంలో ఈశా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

రాజధాని రహదారులు

హరిత మయం..!

■ విజయవాడ-గుంటూరు మధ్య రూ.14.50 కోట్లతో ఏర్పాటు

■ ఉద్యాన మొక్కలు, పచ్చిక మైదానాలు ఏర్పాటు ■ అతిథులకు ఆహ్లాదంతో స్వాగతం

ఈనాడు, అమరావతి

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నగర నిర్మాణంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాష్ట్రంలోనే కాదు.. దేశవ్యాప్తంగా అమరావతి నగర నిర్మాణంపై చర్చ జరుగుతుంది. పలు విదేశీ సంస్థలు నవ్యాంధ్ర రాజధాని నిర్మాణంపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. రాజకీయ వర్గాల్లోనే కాదు.. విద్యారంగంలో, వ్యాపార రంగంలో వాణిజ్యరంగంలో నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణంపై ఉత్సుకత, ఆసక్తి నెలకొన్న విషయం తెలిసిందే. రాజధాని నగర నిర్మాణ నమూనాల పేరుతో దేశంలోనే కాదు.. విదేశాల్లోనూ చర్చ జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పలు విశ్వవిద్యాలయాల విద్యార్థులను ఆహ్వానించి అవగాహన కల్పించింది. రాజధాని నగరాన్ని చూసేందుకు నిత్యం సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రస్తుతం నవ్యాంధ్ర రాజధాని నగరం అమరావతిలో భాగంగా వెలగపూడి గ్రామంలో తాత్కాలిక సచివాలయాన్ని, తాత్కాలిక శాసనసభ, శాసన మండలి భవనం ప్రారంభించిన విషయం తెలిసిందే. గత ఏడాది దసరా నుంచి పాలన ప్రారంభమైంది. అత్యంత ప్రాముఖ్యం ఉన్న రాజధాని నగరం పరిధిలోని జాతీయ రహదారులు, ప్రధాన రహదారులు అదే స్థాయిలో ఉండాలి కదా..! అమరావతి నగరం నీలి, హరిత నగరంగా నిర్మాణమవుతోంది. పచ్చని మొక్కలు, పారే సెలయేర్లు మనసుకు ఆహ్లాదం కలిగిస్తాయనడంలో సందేహం లేదు. అందుకే రాజధాని ప్రాంతంలోని ప్రధాన రహదారులను పచ్చదనంతో నింపుతున్నారు. మొక్కలు పెంచేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. జంటనగరాలుగా గుర్తింపు పొందిన విజయవాడ-గుంటూరు నగరాలను కలిపే జాతీయ రహదారిని రూ. 14.50కోట్లతో పచ్చదనం పెంచేందుకు ఏర్పాట్లు చేశారు. దీనికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ, సీఆర్డీఏ సంయుక్తంగా ఈ పచ్చదనం పెంచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈపనులను ఆర్ అండ్‌బీ ముఖ్య కార్యదర్శి సుమితా దావ్రా పర్యవేక్షించడం గమనార్హం. మరోవైపు అమరావతి అభివృద్ధి సంస్థ, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్తంగా కొన్ని ప్రాంతాల్లో మొక్కలు పెంచుతోంది.



విజయవాడ-గుంటూరు రహదారిపై మొక్క నాటుతున్న సుమితా దావ్రా

ఇదీ పరిస్థితి..!

నవ్యాంధ్ర రాజధాని నగరం అమరావతి గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నుంచి ప్రధాన కార్యాలయాలు విజయవాడ నగరానికి తరలి వచ్చాయి. రాజధానిలో పరిపాలన నగరం నిర్మాణం అయ్యే వరకు అవి ఇక్కడే నిర్వహించనున్నారు. కొన్ని కార్యాలయాలు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసుకున్నారు. గుంటూరులోనూ కొన్ని కార్యాలయాలు ఏర్పాటు చేశారు. గుంటూరు, విజయవాడ పరిధిలో ప్రధాన రహదారులపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ఎంతో మంది ప్రముఖులు పర్యటిస్తుంటారు. దీంతో ప్రధాన రహదారులను శోభాయమానంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో విజయవాడ గుంటూరు మధ్య రూ. 14.50కోట్ల వ్యయంతో పచ్చదనం పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

- గుంటూరు- విజయవాడ మధ్య మూడు దశల్లో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతలో కృష్ణా వారధి నుంచి మంగలగిరి వరకు పనులు చేపట్టారు. దాదాపు 6.5 కిలోమీటర్ల వరకు డివైడర్ల మధ్యలో, రహదారికి ఇరువైపులా మొక్కలు పెంచుతున్నారు. పలు రకాల ఉద్యాన మొక్కలను ఏర్పాటు చేశారు. కడియం ఇతర ప్రాంతాల నుంచి వీటిని తీసుకువచ్చారు.
- మంగళగిరి వరకు పనులు పూర్తయ్యాయి. పచ్చదనం కూడా తివాచీల తరహాలో గడ్డి పెరిగింది. రెండో దశలో మంగళగిరి నుంచి పెదకాకాని వరకు మొక్కలను ఏర్పాటు చేయనున్నారు. దీనికి ఇతర ప్రాంతాల నుంచి పూల, ఉద్యాన వన మొక్కలు తెచ్చి ఏర్పాటు చేస్తున్నారు.
- మూడో దశలో పెదకాకాని నుంచి గుంటూరు వరకు ఏర్పాటు చేస్తారు. ఈ రహదారి అంత్యంత శోభాయమానంగా తీర్చి దిద్దాలని నిర్ణయించారు.
- మొక్కలు పెంచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నీటి వసతిని అందుబాటులో ఉంచారు. బిందు సేద్యం తరహాలో మొక్కలకు నీరు అందించేందుకు డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేశారు. బిందువులుగా నీరు అందించనున్నారు. నిర్వహణ బాధ్యతలను ప్రత్యేకంగా రహదారులు-భవనాల శాఖ తీసుకుంది.
- ఇలా పచ్చదనం పెంచడం వల్ల రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు చెబుతున్నారు. మనసు ఉల్లాసంగా ఉంటుందని రమణీయ ప్రాంతాలను కనువిందు చేస్తూ వాహన చోదకులు వెళతారని అభిప్రాయం వ్యక్తం చేశారు.
- శాస్త్రీయ పద్ధతిలో ఈ మొక్కలు పెంచాలని ఇటీవల జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. ఆమేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

గన్నవరం నుంచి..!



గన్నవరం విమానాశ్రయం నుంచి నగరంలోకి వచ్చే ప్రధాన రహదారి, నగరం నుంచి హైదరాబాద్ వేళ్లే ప్రధాన రహదారిపై కూడా మొక్కలు పెంచారు. పవిత్ర సంగమం వద్ద కూడా ఉద్యానవనాలను ఏర్పాటు చేశారు. అమరావతి అభివృద్ధి సంస్థ, సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేశారు. దీనికి నగరపాలక సంస్థ నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. పవిత్ర సంగమం వద్ద ఏర్పాటు చేసిన మొక్కలు పలువురిని ఆకట్టుకున్నారు. ఇదే తరహాలో రాజధాని ప్రధాన రహదారుల్లోనూ ఏర్పాటు చేయనున్నారు.

- ప్రస్తుతం రాజధాని నగరంలో ఏడు సీడ్‌యాక్సెస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి. మరో 11 రహదారులకు టెండర్లను పిలిచి ఖరారు చేశారు. వీటికి ముందుగానే పచ్చదనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రహదారికి మధ్యలో ఏర్పాటు చేయడంతో పాటు ఇరువైపులా వృక్షాలు పెరిగేలా మొక్కలను ముందే నాటాలని నిర్ణయించారు.
- రహదారులపై ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. ఉపరితలంపై ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువగా ఉంటున్నాయి. వీటిని తగ్గించేందుకు నీలి, హరిత వనాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రహదారులపై ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు, రాజధానిలో ఉష్ణప్రభావం తగ్గించేందుకు పచ్చదనం తప్పనిసరిగా చెబుతున్నారు. దీనికి ఇప్పటి నుంచి మెక్కలు పెంచనున్నారు.
- మరోవైపు అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం జరగనుంది. దీనికి ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నారు.
- రాజధాని నగరంలో రూ.కోట్లు వెచ్చించి మొక్కలు, హరిత వనాలు, ఉద్యానవనాలు ఏర్పాటు చేయనున్నారు.

ప్రమాదాల నివారణకు..!

విజయవాడ నుంచి గుంటూరు వరకు ఉన్న 40 కిలోమీటర్ల రహదారిని పచ్చదనం పెంచేందుకు ఏర్పాటు చేస్తున్నాం. మూడు దశల్లో వీటిని పెంచనున్నాం. దీని వల్ల ప్రమాదాలు తగ్గేఅవకాశం ఉంది. మొత్తం రూ. 14.50 కోట్లు కేటాయిస్తున్నాం. సీఆర్‌డీఏ, గ్రీన్‌కార్పొరేషన్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తాము సంయుక్తంగా ఈ ప్రాజెక్టు చేపట్టాం. అన్ని రాష్ట్ర రహదారులు పచ్చదనం పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. విస్తరించే ప్రాంతాల్లో వృక్షాలను తిరిగి నాటేందుకు సాంకేతికతను, శాస్త్రీయ పద్ధతులను పాటించాలని సూచించాం.

– సుమితా దావ్రా, ముఖ్యకార్యదర్శి, ర.భ. శాఖ



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు

సమస్యను ఎలా పరిష్కరిస్తారో ప్రకటించాలి

చుట్టుగుంట(మల్లికార్జునపేట), న్యూస్‌టుడే: కాపులను బీసీల్లో చేర్చే సమస్యను ముఖ్యమంత్రి ఏ విధంగా పరిష్కరిస్తారనేది స్పష్టంగా ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. గుంటూరు చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బీసీలకు అన్యాయం జరగనివ్వం... కాపులకు రిజర్వేషన్ కల్పిస్తాం' అని ముఖ్యమంత్రి ప్రసంగాలు, హామీల వెనుక నున్న చిక్కుముడిని విప్పాలన్నారు. కాపు సంఘాలు విద్య, ఉపాధికే రిజర్వేషన్ కోరుతున్నామని, రాజకీయ లబ్ధి కోసం కాదనే ప్రకటన ఆంతర్యం ప్రశ్నగా మిగిలిపోతుందన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధి కోసమే అయితే కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన కాపు కార్పొరేషన్ వారికి సరిపోదా అని ప్రశ్నించారు. మంజునాథ్ కమిషన్ వెలువడిన తర్వాత కాపులకు రిజర్వేషన్ ప్రకటన సాధ్యమౌతుందనే ధోరణిలో ముఖ్యమంత్రి మాట్లాడటం అపోహలకు తావిస్తుందన్నారు. మంజునాథ కమిషన్ నివేదిక వెలువడిన తర్వాత జరిగే పరిణామాలు, ముఖ్యమంత్రి కాపులను బీసీలకు నష్టం కలుగకుండా రిజర్వేషన్ కల్పిస్తామనే ప్రకటనలు తదితర అంశాలపై ఈనెల 27న గుంటూరులో జరుగనున్న సంఘ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో అభిప్రాయాలను సేకరిస్తామని, తదనుగుణంగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నామన్నారు. సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య దిశానిర్దేశం చేస్తారని చెప్పారు. సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంగిరేకుల ఆదిశేషు, జిల్లా అధ్యక్షుడు ఈడే మురళీకృష్ణ, నగర అధ్యక్షులు విన్నకోట వెంకటేశ్వరరావు, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, వడ్డెర కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె ఈశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసు, నాయకులు గోపీకృష్ణ, మారేషు, తదితరులు పాల్గొన్నారు.

27న బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 27వ తేదీన గుంటూరులోని చుట్టుగుంటలో నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. గుంటూరులోని చుట్టుగుంట కూడలిలోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల నుంచి సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొంటారని, ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పాల్గొంటారని తెలిపారు.

శిలా తోరణం వ్యవహారం

అనుమతి కోసం దిల్లీ వెళ్లిన దుర్గగుడి ఈఓ



శిలా తోరణం కూల్చివేసిన ప్రదేశమిదే

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దుర్గగుడి అభివృద్ధి పేరుతో కార్యనిర్వహణాధికారులు తీసుకునే తొందరపాటు నిర్ణయాలు దేవస్థానానికి గుదిబండగా మారుతున్నాయి. ఆయా నిర్ణయాల వల్ల దేవస్థానం సొమ్ము వృథా కాగా.. కోర్టులు, కేసుల వరకు వ్యవహారం వెళుతోంది. ఇటీవల పురావస్తు విభాగానికి చెందిన అక్కన మాదన్న గుహలకు ఎదురుగా రూ. లక్షలు వెచ్చించి దుర్గగుడి అధికారులు నిర్మించిన శిలాతోరణాన్ని దేవస్థానం అధికారులే కూల్చివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంలో జరిగిన పొరపాటును దిద్దుకునేందుకు దుర్గగుడి ఈవో సూర్యకుమారి పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్‌ను కలిసేందుకు బుధవారం దిల్లీ పయనమయ్యారు. అదే పని ముందుగా చేసి ఉంటే తోరణాన్ని కూల్చివేయాల్సిన అవసరం లేకుండా ఉండేది. పురావస్తు శాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకోకుండా శిలాతోరణం నిర్మాణం చేపట్టారని ఆ శాఖ అధికారులు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.



అంధులకు మార్గదర్శి

గుంటూరువారితోట, న్యూస్‌టుడే

అంధత్వం ఎవరికైనా మాటల్లో చెప్పలేని బాధ. అడుగు తీసి బయటకు వెళ్లలేని దుస్థితి. ఇంట్లో ఉంటే రక్త సంబంధీకులు వారికి చేదోడుగా నిలుస్తారు. వసతిగృహాల్లో అయితే అడుగులు/ గుర్తులు ఆధారంగా, చేతికర్రల సాయంతో ముందుకెళ్లాల్సిందే. ఒకవేళ ఎక్కడికైనా బయటికెళ్లాలంటే వారికి కష్టమే. ప్రస్తుతం పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా రహదారి దాటాలన్నా.. ఎవరో ఒకరి సాయంతో నడవాల్సిందే. ఇక రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లకెళ్లి ఏదైనా ఊరు వెళ్లాలన్నా ప్రతి ఒక్కర్ని అడుగుతూ ముందుకు వెళ్లక తప్పదు. అయితే ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలనుకునే వారికి మార్గదర్శకం చేయాలనుకున్నారు ఆర్కిటెక్చర్ విద్యార్థులు. ఓ కొత్త ఆలోచన చేశారు. అదేమిటో చదవండి.

అంధుల కోసం ఎన్టీఆర్ బస్టాండ్‌లో ప్రచార బోర్డులు

ఏఎన్‌యూ ఆర్కిటెక్చర్ విద్యార్థుల వినూత్న ఆలోచన

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం (ఏఎన్‌యూ) ఆర్కిటెక్చర్ విభాగంలో మహేష్, లక్ష్మీనారాయణ, చైతన్య, సూర్య, ప్రదీప్, మరో 13 మంది రెండో సంవత్సరం విద్యార్థులు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్స్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (నాసా) కింద ఉన్నారు. అరవై ఏళ్ల నాసాను పురస్కరించుకుని.. సమాజాన్ని ప్రభావితం చేసే ఓ అంశంపై అధ్యయనం చేయాలన్న సూచనలో భాగంగా అంధుల కోసం ఏదైనా చేయాలని వీరంతా భావించారు.

జీవనశైలిపై పరిశీలన

అంధుల మంచి, చెడు తెలుసుకునేందుకు వీరంతా విజయవాడలో జియోన్, ఆక్సిలియం అంధ పాఠశాలల్లోని సుమారు 25 మందిని కలిశారు. పుట్టుకతో అంధత్వమా, వయసు పెరిగే క్రమంలో వచ్చిందా, ప్రస్తుతం ఏం చేస్తున్నారు, వ్యక్తిగత పనులను ఎలా చేసుకుంటారు, ఏం చదివారు, బయటికి వెళ్లాలంటే ఎలా అనే అంశాలపై చర్చించారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్టేషన్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు కష్టంగా ఉందని బదులిచ్చారు. కనీసం సినిమా థియేటర్, పార్కు ఇతరత్రా వాటిని సందర్శించాలంటే కనీసం ఏ ఒక్కరి నుంచి సాయం ఉండదని, దీంతో బయటకి అడుగు వేయలేని దుస్థితి నెలకొందని ఆర్కిటెక్చర్ విద్యార్థుల వద్ద ఆవేదన చెందారు. అంధులు బయటకి వస్తే పరిసరాలు, వాటి ఆనవాళ్ల గుర్తింపు, ప్రాముఖ్యం తెలియజేసేలా ఏదైనా దారి చూపాలనుకున్నారు. విజయవాడలో హరి అనే అంధ ఉపాధ్యాయుని వద్ద బ్రెయిలీ లిపిపై పట్టు సాధించారు. అనంతరం ఆన్‌లైన్‌లో ఆంగ్లం, తెలుగు అక్షరాలపై తర్ఫీదు పొందారు.



ఎన్టీఆర్ బస్టాండ్‌లో విద్యార్థులకు అవగాహన



ప్రచార బోర్డుల తయారీలో.

ఎన్టీఆర్ బస్టాండే వేదికగా..

జనంతో రద్దీగా ఉండే గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్‌ను ఎంచుకున్నారు. అక్కడ బ్రెయిలీ లిపిలో ఉండే ప్రచార బోర్డుల ఏర్పాటుపై ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరికి విన్నవించగా అంగీకరించారు. తదుపరి ఎన్టీఆర్ బస్టాండ్‌లోని ప్లాట్‌ఫాంలు, బస్సుల రాకపోకల వివరాలను సేకరించారు. ప్లాట్‌ఫాం నంబర్ ఎంత, ఆ ప్లాట్‌ఫాం పైకి ఏయే బస్సులు వస్తాయి, అందులో సూపర్ లగ్జరీ, మెట్రో, ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ ఇతరత్రా బస్సుల వివరాలు, రాకపోకలు తదితర వివరాలతో కూడిన ప్రచార బోర్డులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆ అక్షరాలన్నీ కూడా తాకితే అర్థమయ్యేలా రాశారు. దీనిపై ప్రయాణికులు, ఉద్యోగ సిబ్బందితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు సైతం అవగాహన కల్పించారు.

తాకితే చాలు వివరాలు..

ఈ బోర్డులను ప్రధాన పాయింట్లలో అతికించారు. లోనికి వచ్చే మార్గంలో, ఆ తరువాత ప్లాట్‌ఫాంలు, మూత్రశాలలు, ఇనుప కడ్డీలకు అతికించారు. దాన్ని తాకితే ప్లాట్‌ఫాం నంబర్ ఎంత, ఏయే బస్సులు వస్తాయి, సూపర్‌లగ్జరీ, ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సుల వివరాలు, రాకపోకలు తదితర వివరాలు ఉంటాయి. బ్రెయిలీలో రాసిన ఒక చుక్కను తాకుతూ ముందుకెళితే మూత్రవిసర్జన, రెండు చుక్కలైతే మూత్రశాల, ఇలా చుక్కలను ఆధారంగా చేసుకుని గోడ పొడవునా అతికించారు. బోర్డుల ద్వారా కొంతైనా అంధుల అవసరాలు తీర్చవచ్చనేది వారి ప్రధాన ఉద్దేశం.

అంధుల కోసం ఏదైనా చేయాలని

మహేష్, నాసా యూనిట్ కార్యదర్శి

నాసా కింద ప్రభావితం చేసే ఒక అంశంపై ప్రాజెక్ట్ చేయాలని నిర్ణయించాం. అంధుల ఇబ్బందులను గుర్తించాం. వారి కోసం ఏదైనా చేయాలని అందరం ఆలోచించాం. దానికి ప్రచార బోర్డులే రూపకల్పన. ప్రస్తుతం వీటిని ఎన్టీఆర్ బస్టాండ్‌లో అతికించాం. తరువాత హిందూ కళాశాల కూడలి, ఏసీ కళాశాల వద్ద, అమరావతి రోడ్డులో బస్టాఫ్‌ల వద్ద అతికించనున్నాం. మంగళగిరి, విజయవాడ, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట బస్టాఫ్‌లలో ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నాం. ఈ ప్రచార బోర్డులకయ్యే ఖర్చులన్నీ జేబు ఖర్చులవే.. ఆడియో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. అంధుల కోసం తలపెట్టిన ప్రచార బోర్డుల ప్రాజెక్టుఈనెల 24న తమిళనాడు కాంచీపురంలో అందజేయాలి. ఉత్తమ వాటికి బహుమతి ఇవ్వనున్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జనం గుండెల్లో

వీరున్నారు... మీరుంటారా?

పాలనలో తమదైన శైలితో మన్ననలు అందుకున్న అధికారులు

ఆ స్ఫూర్తి అందిపుచ్చుకుని ప్రజలకు సేవలందించాలి

పాలకులు మారతారు.. ప్రభుత్వాలూ మారతాయి.. అధికారులు మాత్రం విశ్రాంత ఉద్యోగులయ్యే వరకు తమ విధి నిర్వహణలో నిమగ్నం కావాల్సిందే. అయితే ఏదో ఉద్యోగం చేశామని కాకుండా కొందరు అధికారులు పాలనలో తమదైన ముద్ర వేసుకుంటారు. ప్రజలకు చేరువ అవుతారు. అటువంటి అధికారులు ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపడితే అందరి మనస్సుల్లో చోటు సంపాదిస్తారు. వారి సేవలు గుర్తుండేలా తమ వీధి, వంతెన, కాలనీ, పార్కులకు ఆ అధికారుల పేర్లు పెట్టుకుని మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రజలు చాటుకుంటారు. అలా ఉద్యోగ జీవన మజిలీలో గుంటూరు, విజయవాడ నగరాల్లో, మండలాల్లో ఎందరో జనం మనసులు గెలుచుకున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్నవారు ఆ స్ఫూర్తిని అందిపుచ్చుకుని ముందుకు సాగితే అమరావతి అభివృద్ధి చెందడంతో పాటు పేదలకు మేలు చేసినవారవుతారు.

- విజయవాడ నగరపాలక సంస్థ, గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

విజయవాడ, గుంటూరు వంటి నగరాలలో పనిచేసిన కొందరు అధికారులు తమదైన పాలన, నిరుపమానమైన సేవల ద్వారా ప్రజల్లో కొలువై ఉన్నారు. వారిని స్మరించుకునేలా నగరంలోని ఒదో ఒక రహదారి, ఓ నిర్మాణానికి, ఇతర కట్టడాలకు వారి పేరు పెట్టుకున్నారు. నగరపాలక సంస్థల అధికారులుగాను, జిల్లా కలెక్టర్లుగాను, ప్రత్యేక అధికారులుగాను పనిచేసిన కొందరు తమదైన పాలనను జంట నగరాల ప్రజలకు రుచి చూపారు. మౌలిక వసతుల్లో మమేకం అయ్యారు. ఫలితంగానే నేడు వారి పేరిట నిర్మించిన వంతెనలు, రహదారులు, ఇతర నిర్మాణాలు సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి.



సేవలో ఎంతో సంతృప్తి



కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్నపుడు 7 వేల మొక్కలు నాటించానని, 100 చెరువుల్లో పూడిక తీయించానని చెప్పారు. అదే సమయంలో తాగునీటి సమస్య తీర్చేందుకు ఓ బావిని పెద్దది చేయించడంతో ప్రస్తుతం దానికి లక్ష్మీకాంతం గుంతగా స్థానికులు పిలుచుకుంటుండటం ఎంతో సంతోషం కలిగించిందని చెప్పుకొచ్చారు.

అజిత్‌సింగ్ (1959 నుంచి 1962 వరకు ప్రత్యేక అధికారి)



విజయవాడ పురపాలక సంఘానికి ఈయన ప్రత్యేక అధికారిగా పనిచేసిన కాలంలో పాలనలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేశారు. నగరాన్ని విస్తరించడం ద్వారా మరిన్ని మౌలిక వసతులు సదుపాయాలను చేరువ చేశారు. నగరంలోని కృష్ణలంక, హనుమాన్‌పేట, ఖుద్దూస్‌నగర్, సీతన్నపేట వంటి పలు ప్రాంతాల్లోని ఆక్రమణలను తొలగించి వారందరినీ ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించి ప్రత్యేక వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించారు. అప్పట్లోనే ఆయన ముందుచూపుతో శాటిలైట్ టౌన్‌షిప్పు మాదిరిగా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దారు. రహదార్లను పూర్తిస్థాయిలో విస్తరించారు. ఆపై విజయవాడను మరింత విస్తరించేందుకు అవకాశం ఏర్పడింది. ఆయన సేవలకు గుర్తుగానే అప్పట్లో అభివృద్ధి చేసిన ప్రాంతానికి అక్కడివారు అజిత్‌సింగ్‌నగర్‌గా నామకరణం చేసుకున్నారు. కృష్ణలంక ఫీడర్ రోడ్డుకు కూడా అజిత్‌సింగ్‌రోడ్డు అనే పేరు ఉంది.

అరండల్‌టాగ్ (కలెక్టర్, (1903))



అరండల్‌టాగ్ పేరున గుంటూరు, విజయవాడలలోని పేటలకు పేర్లున్నాయి. 1903వ సంవత్సరంలో ఆయన వివిధ హోదాల్లోనూ, కలెక్టర్‌గానూ ఈ ప్రాంతంలో పనిచేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాలు విడివిడిగా రెండు జిల్లాలుగా ఉంటే బాగుంటుందన్న ప్రతిపాదనలు ఆనాటికొచ్చాయి. దానికి కావలసిన ఎన్నో క్రియాశీలక కార్యాలను ఆయన చక్కదిద్దారు. ఆ కృతజ్ఞతతోనే రెండు నగరాల్లోనూ అరండల్‌పేటలు వెలిశాయి.

ఎన్ఎస్ బ్రాడీ (1905లో గుంటూరు జిల్లా కలెక్టర్)



1904వ సంవత్సరం అక్టోబర్ 1న కృష్ణా జిల్లా నుంచి గుంటూరు జిల్లా విడివడింది. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లాకు సంబంధించిన భౌగోళిక సరిహద్దులను, సామాజిక అభివృద్ధి అంశాలను సంపూర్ణ స్థాయిలో రూపొందించారు. ఎన్ఎస్‌బ్రాడీ. 1905 నుంచి ఆయన గుంటూరు కలెక్టర్‌గా కూడా పనిచేశారు. ఆయన పరిపాలన, ప్రణాళికల తీరును మెచ్చుకున్న నాటి గుంటూరు ప్రజలు ఆయన పేరున ఒక పేటకు పెట్టుకున్నారు. అదే ఈనాటి బ్రాడీపేట.

ఊర్మిళా సుబ్బారావు (విజయవాడ కమిషనర్ (1984-1986)



ఊర్మిళా సుబ్బారావు నగర్

విజయవాడ పురపాలక సంఘం నగరపాలక సంస్థగా రూపాంతరం చెందాక మొదటి మహిళా కమిషనర్‌గా ఆమె పనిచేశారు. ఆమె పనిచేసిన కాలంలో నగరంలో అప్పటి వామపక్షాల పాలకులకు ఆమె తగిన సహకారం అందిస్తూ నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కొండ ప్రాంతాల్లో మెట్ల మార్గాలు ఏర్పాటు మొదలు మౌలిక వసతులు ఆమె హయాంలోనే వేగంగా జరిగాయి. నగరవాసులకు మౌలిక వసతులకు పెద్దపీట వేశారు. ప్రజలకు చేరువగా ఉంటూనే మరోవైపు ఉద్యోగులకు ఆమె వెన్నుదన్నుగా ఉండేవారు. ప్రస్తుతం ఉన్న పండింగ్ నెహ్రూ బస్టాండ్ ప్రాంతంలోని భాస్కరరావుపేట, కాలువడ్డు ప్రాంతంలోని అనేక ఆక్రమణదారులను తొలగించి గట్టు వెనుక ప్రాంతానికి తరలించారు. విశాలమైన స్థలాన్ని బస్‌స్టేషన్ నిర్మాణం కోసం అందుబాటులోకి తేగలిగారు. ఆపై గట్టు వెనుక ప్రాంతంలో దాదాపు 30 ఎకరాల్లో అభివృద్ధి చేసిన ఆయా కొత్త ప్రాంతానికి తర్వాత స్థానికులే ఊర్మిళాసుబ్బారావునగర్‌గా పేరుపెట్టుకుని నాటి కమిషనర్‌గా ఆమెను గుర్తుచేసుకుంటున్నారు.

నటరాజన్ గుల్జార్ (విజయవాడ కమిషనర్(2005- 2008))



అప్పటి కమిషనర్ నటరాజన్ గుల్జార్ పట్టుదల, శ్రమ ఫలితంగానే రూ.1422 కోట్ల విలువైన 19 ప్రాజెక్టులు గల అతి పెద్ద పథకమైన జేఎన్ఎన్‌యూఆర్ఎం విజయవాడకు మంజూరైంది. ఆయన దీనికోసం ఢిల్లీ అనేకసార్లు తిరిగొచ్చారు. సెంట్రల్ శాంక్షనింగ్ అండ్ మ్యానిటరింగ్ కమిటీని సైతం మెప్పించి నిధులు తీసుకొచ్చారు. ఆయన హయాంలో అవినీతికి తావుండేది కాదు. నగరంలోని చెత్త, చెదారం కేవలం డంపర్‌బిన్నులోనే కనిపించేది. ఆయన సేవలకు గుర్తుగా నగరపాలక సంస్థలో అప్పట్లో కొత్తగా నిర్మించిన సభాహాలుగా గుల్జార్ సమాలోచన మందిరంగా పేరు పెట్టగా, ఆపై రామలింగేశ్వరనగర్ ప్రాంతంలో కాలువపై నిర్మించిన వంతెనకు సైతం నటరాజన్ గుల్జార్ వంతెనగా నామకరణం చేశారు. బందరు రోడ్డు వెంట డీవీ మేనర్ పక్కనున్న రహదారికి సైతం గుల్జార్ మార్గ్‌గా పేరుపెట్టుకుని నగరవాసులు ఆయన్ను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు.

వీరపాండియన్ (నగరపాలక సంస్థ కమిషనర్(2015-2017))

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఇటీవల వరకు పనిచేసిన వీరపాండియన్ సైతం తనదైన పాలనతో పాలకులను, విపక్షాలను, ప్రజలను మెప్పించారు. నిధుల కొరత ఉన్నా, అభివృద్ధి వైపు ఆయన పయనం కొనసాగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన పెద్దపీట వేశారు. కార్పొరేటర్లు కోరిన అభివృద్ధి పనులను కాదనకుండా చేస్తారన్న పేరు తెచ్చుకున్నారు. ఆయన సేవలకు గుర్తుగా కృష్ణలంక 24వ డివిజన్ పరిధిలో ఇటీవల నిర్మించిన సామాజిక భవనానికి ఆయన పేరు పెట్టారు.

ఏవీఎస్ రెడ్డి

(కృష్ణా కలెక్టర్, విజయవాడకు ప్రత్యేక అధికారి (1976-1977)

కృష్ణా జిల్లా కలెక్టరుగా కూడా ఈయన చిరస్మరణీయమైన సేవలు చేసి పాలనలో తనదైన శైలిని ఏర్పరుచుకున్న ఏవీఎస్‌రెడ్డి. ఆపై విజయవాడ పురపాలక సంఘానికి ప్రత్యేక అధికారిగా పనిచేశారు. అప్పట్లో కాలువ ఒడ్డున ఉన్న విజయవాడ పురపాలక సంఘం కార్యాలయానికి సరైన రహదారి లేకపోవడం రైవస్ కాలువపై ఉన్న పీనుగుల వంతెన నుంచే వెళ్లాల్సి వచ్చేది. ఆరోజుల్లో పురపాలక సంఘం ఆదాయం అంతంత మాత్రంగా ఉన్నా, ఆయన పట్టుబట్టి రైవెస్ కాలువపై ప్రత్యేకంగా మరో వంతెన నిర్మాణం చేయించారు. ఆయన హయాంలోనే మెదటిగా సోడియం వేపర్(ఎస్‌వీ) దీపాలు విజయవాడకు పరిచయం అయ్యాయి. మొదటిసారిగా పలు ప్రధాన రహదార్ల వెంట ఈ దీపాలు అమర్చి రాత్రిళ్లు విద్యుత్తు వెలుగులను ప్రజలకు పరిచయం చేశారు. మరోవైపు ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడటం ద్వారా ఉద్యోగుల గుండెల్లో నిలిచిపోయారు. ఆయన నగరానికి చేసిన సేవలకు గుర్తుగా సింగ్‌నగర్ ప్రాంతంలోని ప్రధానమైన రహదారికి ఏవీఎస్ రెడ్డి రోడ్డు అని పేరు పేరుపెట్టుకున్నారు.



ఏవీఎస్ రెడ్డి రోడ్డు

వీరి బాటలో సాగాలి..

ఎందరో అధికారులు.. వారిలో కొందరే తమదైన శైలిలో ప్రజల అవసరాలు తీర్చి ప్రయత్నం చేస్తూ తమను చిరకాలం గుర్తుంచుకునేలా చేస్తారు. అటువంటి అధికారులనే కొత్తతరం, యువతరం అధికారులు సైతం స్ఫూర్తిగా తీసుకుని పాలనలో, అభివృద్ధిలో మరింతగా ముందుకు సాగడం ద్వారా తమదైన శైలిని ఏర్పాటు చేసుకోవాలి. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయే యత్నం చేయాలని. కొందరైనా అలా తమ ప్రయత్నాన్ని కొనసాగిస్తారని ఆశిద్దాం.

అమ్మా... మోయలేకపోతున్నా!

బడిసంచి బరువుపై తెలంగాణ బాటలో నడిస్తే మేలు

నవ్యనగరిలో పిల్లల సృజన దెబ్బతినకుండా చర్యలు అవసరం

విజయవాడలోని ఓ ప్రయివేటు పాఠశాల నుంచి వస్తున్న రెండో తరగతి విద్యార్థి జస్వంత్ తనకు తెలిసిన వారి మోటారు సైకిల్ ఎక్కి ఇంటికొచ్చే దారిలో ప్రమాదం బారిన పడ్డాడు. కాలు మడమ రక్తసిక్తమైంది. అంతలో పరుగున వచ్చిన తల్లి.. నేనొచ్చే వరకు ఆగొచ్చు కదరా.. ఎవరి బండి ఎక్కవద్దన్నానుగా అని ప్రశ్నించింది. పుస్తకాల బ్యాగ్ మోయలేక అంకుల్ బండి ఎక్కానమ్మా అని చెప్పగానే ఆ తల్లితో పాటు అక్కడ చేరిన అందరి కళ్లు చెమ్మగిల్లాయి. బడి సంచి బరువు ఎంతగా ఉందో.. పిల్లలను ఎంతగా బాధిస్తుందో చెప్పడానికి ఇదో చిన్న ఉదాహరణ.

– అమరావతి ఫీచర్స్, న్యూస్‌టుడే



బడి పిల్లలపై పుస్తకాల సంచి భారం తగ్గించాలని.. ఇంటిపని (హోంవర్కు) ఒత్తిడిని కట్టడి చేయాలని బాలల హక్కుల సంఘం గడిచిన బుధవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలు చేసింది. విచారణ స్వీకరించిన కమిషన్ అక్టోబరు 30వ తేదీ లోపు వివరణ ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. బడిసంచి అధిక భారంతో అనేక ఆరోగ్య సమస్యల్ని చిన్నారులు ఎదుర్కొంటున్నారని.. ఇంటి పని పేరిట కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని భయంతో పిల్లలు మానసికంగా దెబ్బతింటున్నారని బాలల హక్కుల సంఘం బాధ్యులు కమిషన్‌కు ఆధారసహితంగా వివరించారు.

బడి సంచి బరువు.. ఇంటిపని ఒత్తిడి.. ఈ రెండింటి భారం భరించలేక బాల్యం చిత్తవుతుంది. విజ్ఞానాన్ని అందించాల్సిన పుస్తకాల్ని చూసి ప్రేమతో వాటితో మమేకం కావాల్సిన చిన్నారులు వాటిని చూస్తేనే పారిపోయే దూరం జరిగే పరిస్థితులు నెలకొంటున్నాయి. తన శరీర బరువులో సగానికి పైగా బరువును ప్రతిరోజు విద్యార్థి మోస్తూ బడికి వెళ్లి రావడం ఆరోగ్యపరంగా ఇబ్బందుల్ని తెచ్చి పెడుతుంది. జాతీయ విద్యా బోధన పరిశోధన శిక్షణ సంస్థ(ఎన్‌సీఆర్ఈటీ) బడిసంచి బరువుపై ఒక సర్వేను నిర్వహించింది. ఇందులో నాలుగైదు తరగతులు చదివే విద్యార్థుల శరీర బరువు 18 నుంచి 22 కేజీలు ఉంటుంది. అదేవారు మోసే బడిసంచి బరువు ప్రభుత్వ బడుల్లో 10-12 కేజీలు.. ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో 14-18 కేజీలు. 8 నుంచి 10 తరగతుల విద్యార్థులయితే 20 నుంచి 30 కేజీల బ్యాగును మోయాల్సి వస్తుంది. వీటికితోడు క్యారేజీ, నీటి సీసాలు, బూట్ల బరువును అదనంగా మోయాల్సిందే. ప్రభుత్వ బడుల కంటే ప్రైవేట్‌లో ఇది మరింత ఎక్కువైంది.

నవ్యనగరిలో ఇప్పుడిప్పుడే నవ్యబాట..

పిల్లలపై మోత బరువు దించే చర్యలు ఇప్పుడిప్పుడే నవ్యనగరిలో మొదలవుతున్నాయి. చిత్తూరులో రిషివ్యాలీ తరహా బోధనకు గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని నాలుగేసి బడుల్లో శ్రీకారం చుట్టారు. త్వరలోనే ఒక్కో మండలానికి రెండు బడులు చొప్పున ఈ విధానం అమల్లోకి రాబోతుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బడిసంచి బరువును తగ్గిస్తున్నారు. రెండు జిల్లాల్లోని ప్రముఖ ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా తమ సిలబస్‌ను తగ్గించేందుకు కృషి చేస్తున్నాయి. ప్రభుత్వ పరంగా తెలంగాణలో మాదిరిగా నిర్ణయం తీసుకోకపోవడం సమస్యగా మారుతుంది. మోత బరువు.. ఒత్తిడి లేని వాతావరణం ఉంటేనే పరిస్థితిలో మార్పు వస్తుంది.

పొరుగు రాష్ట్రం చేసింది.. మరి మనమో..?

- మన పొరుగునే ఉన్న తెలంగాణ రాష్ట్రం బడి సంచి బరువు తగ్గింపునకు ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే చర్యలు తీసుకుంది. గడచిన జులై 17 నుంచి ఈ నిర్ణయం అమలవుతుంది.
- ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఇంటి పని అసలు ఉండకూదని వినోదం, విజ్ఞానదాయక, ఆటలతో కూడిన విద్యను అన్ని పాఠశాలల్లో అందించాలని.. అవి చిన్నారుల హక్కుగా పేర్కొంది. నీటి సీసాలను పిల్లలు ఇంటి నుంచి వెంట తీసుకురాకుండా అన్ని బడుల్లో సురక్షిత తాగునీరందించే చర్యల్ని చేపట్టింది.

తెలంగాణాలో తరగతుల వారీగా సంచి బరువు ఇలా...

ఒకటి, రెండు తరగతులకు: 1/2 కేజీలు
మూడు నుంచి ఐదు వరకు: 3 కేజీలు
ఆరు, ఏడు తరగతులకు: 4 కేజీలు
ఎనిమిది, తొమ్మిదికి: 4.5 కేజీలు

ఈ బరువులకు మించకూడదని అన్ని పాఠశాలలకు హెచ్చరికలు చేసింది. ఎన్‌సీఆర్‌టీఈ రుపొందించిన పుస్తకాలే బడుల్లో ఉండాలని మిగిలినవి ఉంటే చర్యలుంటాయనే హెచ్చరికలు చేసి అమలుపై దృష్టి సారించింది.

మోత బరువు.. పని ఒత్తిడితో సమస్యలివే..

- వెన్నునొప్పి
- కండరాల నొప్పులు
- శారీరక, మానసిక సమస్యలు
- చదువుపై ఏకాగ్రత తగ్గి అనారోగ్యం
- సృజనను తగ్గిస్తుంది.
- పని ఒత్తిడితో చదువు పట్ల పిల్లల్లో ఆసక్తి తగ్గుతుంది. పుస్తకాల నుంచి దూరంగా వెళ్లిపోతే బాగుంటుందనే భావన రగిలిస్తుంది. ఫలితంగా కొందరు చదువుకు దూరమవుతున్నారు.

ఎన్‌సీఈఆర్‌టీఈ ఏం చెబుతుందంటే..

మోత బరువు తగ్గింపునకు గడచిన ఏడాది నవంబరు 21న ఎన్‌సీఈఆర్‌టీ స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఒకటి, రెండో తరగతులకు రెండు పుస్తకాలు, 3 నుంచి 5వ తరగతి వరకు మూడు పుస్తకాలు ఉండాలని స్పష్టం చేసింది. సీబీఎస్ఈ బడిపిల్లలపై ఒత్తిడి తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచిస్తుంది.

విద్యా మనోశాస్త్రం చెబుతుందొకటి.. జరుగుతుంది మరొకటి..

పాఠశాల స్థాయిలో ఒక విద్యార్థికి మోతాదుకు మించిన ఇంటి పని ఇవ్వకూడదంటూ విద్యా మనో విజ్ఞానశాస్త్రం చెబుతోంది. పాఠశాల స్థాయి పిల్లలు రోజులో 7 గంటలు బడిలో గడపాలి. బడికి వెళ్లి వచ్చేందుకు ఒక గంట.. దైనందిన వ్యవహారాలకు 2 గంటలు, నిద్రకు 8 గంటలు మొత్తం 18 గంటలు కేటాయించాలి. మిగిలిన ఆరు గంటల్లో గంట మాత్రమే ఇంటిపనికి కేటాయించాలి. మిగిలిన ఐదున్నర గంటల్లో కనీసం రెండు గంటలు ఆడుకునేందుకు, మూడున్నర గంటలు పిల్లలు తల్లిదండ్రులతో సంతోషంగా గడపాలి. క్షేత్రస్థాయిలో మాత్రం ఉదయం నుంచి రాత్రి వరకు చదువు. బడి నుంచి ఇంటికి వస్తూనే హోంవర్కు చేసుకుని ఇంకేదైనా చేయమనే మాటలు వినిపిస్తుండటం పిల్లల్ని నొప్పిస్తుంది.

లేదు కులమతం.. మట్టి ప్రతిమలే జనహితం



మట్టి వినాయక విగ్రహాలతో ముస్లిం విద్యార్థులు, యువత

విజయవాడ పాలిక్లినిక్ రోడ్డో జీఈవీ ప్రాజెక్టు, యూత్‌ఫర్ సేవ సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ముస్లిం విద్యార్థులు పంపిణీ చేశారు. రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న వారికి ఉచితంగా అందజేశారు. మట్టి వినాయకుడినే పూజించాలని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రచారం చేశారు.

– ఈనాడు, విజయవాడ



పాలిక్లినిక్ రోడ్డో వాహనదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారిలా..

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIE
CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

AGRIBUSINESS

POULTRY

నాటుకోళ్ల అమ్మకం: సంప్రదించండి. ✆ 99494 52666.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

మహేంద్ర 17+1 Seater, 2007 మోడల్ ఇబ్రహీంపట్నంనందు గల స్కూల్ బస్ అమ్మబడును. ✆ 80082 52295, 99858 88023.

BUSINESS SERVICES

PRINTING SERVICES

ఫ్లాష్ ఫోటోస్టాట్: హైస్కూల్ రోడ్డు బస్‌స్టాప్, పటమట, విజయవాడ. ✆ 2550990. ★ AO బిగ్‌సైజ్ జిరాక్స్, ప్రాజెక్ట్ వర్క్స్, హై రెజిల్యూషన్ కలర్ స్కానింగ్, బ్లాక్ & వైట్ కలర్ ప్రింట్స్, శుభలేఖలు, ఇన్విటేషన్ కార్డులు, ID కార్డులు, బ్రోచర్స్, ఫ్లెక్స్ బ్యానర్స్ ఆల్ ప్రింటింగ్ & బైండింగ్ వర్క్స్‌కు సంప్రదించండి.

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 8978148055

CNC Milling & CNC Lathe Available for Dies Making & Job Works. Contact: Ramesh Auto Industries Pvt ltd. ✆ 90529 97777

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97054 98444.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 55908.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 98483 43452.

పేపర్ ప్లేట్స్ టి కప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌ఫోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 73370 41857.

డైస్ తయారీ చేయుటకొరకు CNC మిల్లింగ్ మరియు CNC లేత్ కొండపల్లి నందు కలవు. సంప్రదించగలరు. ✆ 90529 97777.

> **గమనిక**
>
> క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EDUCATION

అతి తక్కువ ఫీజుతో 10th, ఇంటర్, డిగ్రీ, PG, సింగిల్ సిట్టింగ్, B.Tech, M.Tech, M.Phil, PHD, Eligible for All Govt Jobs. న్యూలైఫ్ ఇనిస్టిట్యూట్ 4/7 బ్రాడీపేట గుంటూరు. అడ్మిషన్ గైడెన్స్ ✆ 92480 10203

COACHING CENTRES

ప్రీప్రైమరి టీచర్స్ ట్రైనింగ్‌లో శిక్షణ. గవర్నమెంట్ రికగ్నైజ్డ్ సర్టిఫికేట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అమెరికన్ మాంటిస్సోరి టీచర్స్ ట్రైనింగ్ కోర్స్. ✆ 92462 22529.

FINANCIAL SERVICES

INSURANCE

LIC Jeevan Akshay Plan Closing Very Shortly, So, Deposit for Higher Rate of Interest for Life Time Guaranteed Scheem, T.Y.Gupta. ✆ 98855 81774.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

PAYING GUEST ACCOMN.

GUEST HOUSE

T-Emperor Service Apts A/C Vididhi House for 100 Pax ★ Guest House ★ individual Rooms ★ Banquet Hall 150 Pax Siddartha Nagar ✆ 99518 49755.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ఫులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

2 BHK Under Construction Flats and Commercial Space in Currencynagar are for Sale ✆ 91004 42647, 43.

NTR హౌసింగ్ ప్రీమియం అపార్ట్‌మెంట్స్ విజయవాడ బందరు రోడ్డుకు అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సదుపాయాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర॥ 92464 82022, 94401 20033, 73372 43565.

శ్రీనివాసానగర్, బ్యాంక్ కాలనీ, పరిటాల ఓంకార్ ఫంక్షన్‌హాల్ దగ్గర గృహప్రవేశానికి సిద్ధంగా గల 3 B/R ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 90002 57777, 70326 23777.

ప్రసాదంపాడు St.Anns స్కూల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 2 BHK 805 S.Ft. బైక్ పార్కింగ్‌తో గృహప్రవేశానికి సిద్ధం. కేవలం 28 లక్షలకే. ✆ 97054 14445.

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

2 BR ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో ఆక్యుపేషన్‌కు అనువుగా అమ్మకానికి కలవు & ఇండిపెండెంట్ డూప్లెక్స్ హౌస్, 184 చ॥గ॥, 3400 చ॥అ॥లలో కొత్తగా నిర్మించి 2 కార్ల పార్కింగ్‌తో కానూరులో అమ్మకానికి కలవు. ✆ 98665 75257.

34 లక్షలకే మధురానగర్, పప్పులమిల్లు వద్ద, 85 చ.గ.లలో సింగిల్ బెడ్‌రూమ్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 74167 50222.

LAND FOR SALE

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో తక్కువ రేట్లలో భూములకై సంప్రదించండి. మరియు 5 AC నుండి 100 AC ఎకరాల వరకు ఫామ్ ల్యాండ్స్ డెవలప్ చేసి ఇవ్వబడును. సురబి డెవలపర్స్. సం॥. S.చౌదరి. ✆ 85008 37009

PLOT FOR SALE

ఉయ్యూరు దగ్గర CRDA ప్లాట్స్ చ.గ. 5,900/-, 80% బ్యాంక్‌లోన్. బందరురోడ్డుకి అతిచేరువలో, సిటీ బస్ రూట్, తక్షణం ఇళ్ళు కట్టుకొనుటకు ప్లాట్స్. 9 గ్రా. గోల్డ్, రి.జి. ఫ్రీ. ✆ 92907 29258.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

పెనమలూరు, చోడవరం వెళ్ళే రోడ్డు, చాణిక్యనగర్‌నందు 9వ నెంబరు 3 1/2 సెంట్లు ప్లాటు అమ్మకానికి కలదు. Cont: 94917 53038.

ఉడాకాలనీ LIG-2 నందు పడమర ఫేసింగ్ 165 చ॥గ॥, చ॥గ॥ రూ. 26,000/- ★ కేసరపల్లి R.T.C కాలనీ ఉడా లేఅవుట్‌లో పడమర ఫేసింగ్ 189 చ॥గ॥, 34x50. చ॥గ॥ రూ. 12,000/- ★ జి.కొండూరు మండలం చెవుటూరు నందు ఇళ్ళ మధ్యలో తక్షణ గృహ నిర్మాణానికి 2 సెంట్లు, 3 సెంట్లు, 4 సెంట్లు ల్యాండ్ కన్వర్షన్ చేయబడినది. 33 అ॥రోడ్‌తో అమ్మకము. ✆ 90105 82244.

సింగ్‌నగర్ ఇందిరానాయక్‌నగర్‌లో ఉత్తరం ఫేసింగ్ 18.5x41=84.27 చ॥గ॥ రూ. 35,000/- ★ పాయకాపురం ఇన్నర్‌రింగ్‌రోడ్ నందు విద్యుత్‌లత కాలనీ దగ్గర 226 చ॥గ॥ పడమర ఫేసింగ్ 40 అ॥రోడ్, చ॥గ॥ రూ. 16,000/- ★ గుణదల మూడు వంతెనల దగ్గర టీచర్స్ కాలనీ ప్రక్కన తూర్పు ఫేస్ 46.2x66=338 చ॥గ॥, చ॥గ॥ రూ. 20,000/- స్థలాలు అమ్మకము. ✆ 90105 82244.

LEASE / RENT

10,000 Sq.Ft. (ప్రత్యేక లిఫ్ట్ కలదు) విజయవాడ ఆటోనగర్, ఫేస్-3 నందు హాస్టల్స్, బ్యాంక్ ఆఫీసులకు, కాల్‌సెంటర్లకు, బి.పి.ఓ. ఆఫీసులకు, కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు మొ॥వాటికి అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 92480 91122.

TO-LET

COMMERCIAL

ఆటోనగర్ కానూరు రోడ్‌లో 7000 S.Ft. గోడౌన్ మరియు యనమలకుదురులో 4000 S.Ft. గోడౌన్ అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 94906 03388.

2500 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ కబోర్డ్ సౌకర్యంతో ఆఫీసులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు కలదు. అడ్రస్: మొగల్‌రాజ్‌పురం, జమ్మిచెట్టు సెంటర్‌లోని బోయపాటి మాధవరావు వీధి. ✆ 98487 97111.

JOBS

Sree Satyanarayana Spinning Mills Ltd. Tanuku Needs M.Com With 15/20/25 Yrs Experience as A.O/ A.M/ G.M F&A sssmillls.tanuku@gmail.com

Required Experienced Admin cum Operations in FA Capital Vijayawada. Qly: Degree + Typing skills + Excel. ✆ 89777 50666.

Wanted Physical Trainer for 15 Years Boy - Sitanagaram. Contact: 88851 31792.

Wanted Field/Marketing Executives for Bank Loans, Q:10th, Inter, Degree. Contact with your Resume. Cell: 96429 55788.

Accountant (Sr/ Jr) HR Exe/ Store Manager/ Civil Engineers/ Hardware/ Net Working/ Telecallers/ Sal: 7K to 35K. ✆ 0866-6641333.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా Male/Female మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 94907 89174, 91332 95777.

సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం+కమీషన్ మరియు ఏజెంట్లు కావలెను. ✆ :89995 55666, 90006 16677.

ప్రముఖ ఆప్టికల్ షోరూమ్స్‌నందు పనిచేయుటకు యువతి/ యువకులు కావలెను. శిక్షణ ఇవ్వబడును. 10th/ ఇంటర్, A.V. ఆప్టికల్స్, విజయటాకీస్ సెంటర్, VJA. ✆ 0866- 6646644.

కంప్యూటర్ ఉన్నవారికి Online Home based డేటా ఎంట్రీ (టైపింగ్) వర్క్స్ కలవు. డైలీ పేమెంట్స్ కలవు. No Targets. ✆ 90591 00048.

మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్ వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారంవారం పేమెంట్స్. Qul: 10th+ VJA. ✆ 79938 21967, 88977 64285.

ప్రైవేటు బ్యాంకులో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (9 No's) కావలెను. Age: 35 లోపు, Q: ఇంటర్ - P.G. జీ: 12500-16700. ✆ 90529 40550.

చెర్రీస్ వారి క్యూబ్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవముగల వెయిటర్స్ కావలెను. ✆ 98667 05402, 0866 - 6454444.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 7396608891.

ఉచిత శిక్షణ & ఉపాధి కేంద్రం: MEPMA ఆధ్వర్యంలో Tally, MS Office, Typing, PD కోర్సులలో ఉచిత శిక్షణ. బెంజిసర్కిల్, విజయవాడ. ✆ 0866 - 6666334, 73311 23828.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థకు: ★ ABM's (ఏదేని డిగ్రీ) ★ అకౌంటెంట్ (B.Com; Tally) మరియు DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 72077 71855, 81213 20891.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, తిరువూరు, విజయవాడలలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా కావలెను. మైక్రో ఫైనాన్స్ రంగంలో అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఉ॥ 10 గం॥ 1 గం॥ లోపు సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్, # 27-18-15, పాత IOB ఎదురుగా నవరంగ్ థియేటర్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ. ✆ 96666 99716.

Medplus మెడికల్ షాపులలో Pharmacistగా పనిచేయుటకు D/B Pharmacy చదివినవారు మరియు SSC పాసైనవారు ఫార్మసీ అసిస్టెంట్స్‌గా పనిచేయుటకు ఆసక్తి కలవారు కావలెను. Ph: 8498064201, 7660005077.

Male అకౌంటెంట్ కావలెను: ఇంటర్నల్ ఆడిట్‌చేయగల రియల్‌ఎస్టేట్ అనుభవంగల వారికి ప్రాధాన్యత. Qly: B.Com; Age: 30 Yrs. ✆ 94412 45859.

విజయవాడ – మంగళగిరిలలో పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్, సె.గార్డ్స్, ఆ.బాయ్స్, డ్రైవర్స్, బాత్‌రూమ్, లెట్రిన్స్ కడుగుటకు (స్త్రీ/ పురుషులు) కావలెను. ✆ 73374 42303/04.

కోటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు అనుభవం గల మేనేజర్స్, టీం లీడర్స్ 10 మంది కావలెను. వ: 30+, Q: ఇంటర్ + జీతం + ఇన్సెంటివ్స్ 50 వేల వరకు. ✆ 96668 12402.

ప్రముఖ రియల్‌ఎస్టేట్‌నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. గృహిణులు, యువతి/ యువకులకు ప్రాధాన్యత. ✆ 79951 41549.

1500 లకే డి.టి.పి, ఫొటోషాప్ ఇంటర్‌నెట్ టైపింగ్ కోర్సులు నేర్పించి 10,000/-ల ఉద్యోగం ఇప్పించబడును. Contact: 99851 53399.

"3 నుండి 5 తరగతి" వరకు అన్ని సబ్జెక్టులలో బోధించుటకు మరియు కంప్యూటర్ టీచర్లు కావలెను. నున్న, సింగ్‌నగర్ పరిసర వారికి ప్రాధాన్యత. ✆ 94402 76318, 89855 00100.

ప్రముఖ ఆర్గానిక్ కంపెనీ కొరకు జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేయుటకు ఏరియా సేల్స్ మేనేజర్ (ASM) లు కావలెను. అర్హత: డిగ్రీ/ పి.జి. వయస్సు: 25-35 సం॥లు. జీతం: 25,000/- సంప్రదించండి. ✆ 96186 99710.

భారత మహిళా మండలి యందు లేడీస్ హాస్టల్‌లో పనిచేయుటకు ఎటువంటి బాదరబందిలేని వార్డెన్, వంటమనిషి కావలెను. జీతం: 5 వేలు. ✆ 0866 - 2574309.

FACULTY / TEACHERS

Need Tutor For 4 Yr Old @ Home. Sal 20k/m. Mail Details For Intrw. ravikiransunkara@gmail.com.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹ 700/-
(5 Lines)
BLACK & WHITE CLASSIFIED
₹ 600/-
(5 Lines)
PH: 80087 09525
80080 12644
80087 09526
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

చోరీకేసులో నిందితుడి అరెస్టు

₹ 2 లక్షల విలువైన నగలు స్వాధీనం



గణేశ్, వెంకటలక్ష్మిలను విలేకరుల ఎదుట హాజరు పరిచి వివరాలు వివరిస్తున్న సీఐ ఎంవీ దుర్గారావు

గుడివాడ, న్యూస్‌టుడే : చోరీకేసులో నిందితుడిని అరెస్టు చేసి ₹ 2 లక్షల విలువైన నగలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎంవీ దుర్గారావు తెలిపారు. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆయన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న నగలను విలేకరులకు చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 7న బైపాస్ రోడ్డులోని ఒక ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడు పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన సిరపు గణేశ్ అని వివరించారు. అతను కొంత కాలంగా బేతవోలులో తల్లి వెంకటలక్ష్మితో కలిసి నివాసముంటున్నాడని వివరించారు. బుధవారం గణేశ్‌ను అరెస్టుచేసి ₹ 2 లక్షల విలువైన నగలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గణేశ్ గతంలో తాడేపల్లిగూడెంలో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. దొంగిలించిన నగలను తన తల్లి వెంకటలక్ష్మి సాయంతో విక్రయించేవాడని తెలిపారు. నిందితుని అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన హెచ్‌సీ ఆంజనేయులు, సిబ్బంది బాబు, శ్రీనులను డీఎస్పీ మహేశ్ అభినందించారని ఆయన పేర్కొన్నారు.

చోరీ కేసుల్లో ముగ్గురు యువకుల అరెస్టు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు వేర్వేరు చోరీ కేసుల్లో ముగ్గురు యువకులను సీసీఎస్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.

✧ ప్రకాశం జిల్లా ఒంగోలు కరువాది గ్రామానికి చెందిన దేవరపల్లి శ్రీరాం (21) పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతూ కోకా సంజీవరావు వీధిలోని పురుషుల వసతి గృహంలో ఉంటున్నారు. తోటి విద్యార్థులకు చెందిన 2 ఖరీదైన ఫోన్లను దొంగిలించి వాటిని అమ్మేందుకు ఎన్టీఆర్ కాంప్లెక్సు వద్ద ప్రయత్నిస్తుండగా సీసీఎస్ పోలీసులు అతనిని అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి రూ.30వేల విలువైన రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

✧ దుర్గాపురానిని చెందిన కుక్కపల్లి భార్గవ్ (28) ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. చెడు వ్యసనాలకు లోనై దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ నేపథ్యంలో జులై 15న ప్రసాదంపాడులోని తెలిసిన వారింటికి వెళ్లి బంగారువస్తువులను చోరీ చేశాడు. మరలా 17న వచ్చి మరోసారి మరికొన్ని నగలను దొంగిలించాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు వన్‌టౌన్ శివాలయం వీధిలో భార్గవ్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 95 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

✧ కొత్తపేటకు చెందిన వర్రే గురు శివకుమార్ (38) ఫినాయిల్ అమ్ముతుంటాడు. పలు దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలో సూర్యారావుపేట విష్ణువర్ధనరావువీధిలోని రెండు సెల్‌ఫోన్లను చోరీ చేసాడు. వీటిని అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా ఏలూరురోడ్డులో విజయాటాకీస్ వద్ద అరెస్టు చేసి రూ.20వేల విలువైన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

వైరల్ జ్వరంతో వివాహిత మృతి



శీలం రాజ్యం (పాతచిత్రం)

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని పాములలంకలో వైరల్‌జ్వరంతో వివాహిత శీలం రాజ్యం (45) మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆమెకు రెండు రోజుల కిందట జ్వరం రాగా స్థానిక ఉచితవైద్యశిబిరంలో చికిత్స పొందింది. జ్వరం తగ్గకపోవటంతో కుటుంబసభ్యులు ఉయ్యూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. రాజ్యానికి ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడంతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆమె భర్త నాగేశ్వరరావు కూడా వైరల్ జ్వరంతో బాధపడుతుండటంతో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాలనాయక్ సిబ్బందితో ఇంటికి వెళ్లి వైద్యసేవలు అందజేశారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలున్నారు. రాజ్యం కుటుంబసభ్యులకు చంద్రన్న బీమా పథకం కింద బీమామిత్ర ఆదిలక్ష్మి మట్టిఖర్చుల నిమిత్తం ₹ 5 వేలు కుటుంబసభ్యులకు అందజేశారు. పాములలంకలో వైరల్‌జ్వరాలతో ఇప్పటి వరకు ఇద్దరు మృతి చెందడంతో గ్రామస్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

యువతకు అవకాశాలు కల్పించేందుకే ఉద్యోగ మేళా

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు కార్పొరేట్ కంపెనీల్లో అవకాశాలు కల్పించేందుకు నిర్వహించిన జాబ్ మేళా ఉత్తమ ఫలితాలను ఇస్తోందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఇబ్రహీంపట్నం నిమ్రా కళాశాలలో బుధవారం జాబ్ మేళా జరిగింది. జాబ్ మేళాలో ఉద్యోగాలు సంపాదించిన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను మంత్రి దేవినేని బుధవారం సాయంత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి జాబ్‌మేళాల ద్వారా ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వారికి మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. జాబ్‌మేళాలో ఎంపికైన అభ్యర్థులకు కొన్ని కంపెనీలు నైపుణ్యాలను మెరుగుపరిచి ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి పరిణామమన్నారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 4 వేల మంది వరకు తరలిరావడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని జాబ్‌మేళాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న మంత్రి దేవినేని

అనూహ్య స్పందన : బుధవారం ఉదయం పది గంటలకు ప్రారంభమైన జాబ్ మేళా సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. 46 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఫార్మా, ఇంజినీరింగ్, మార్కెటింగ్, డిగ్రీల ఆధారంగా విభజించి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సాయంత్రం వరకు జరిగిన ఇంటర్వ్యూల్లో 3883 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోగా 1350 మందికి ఆఫర్ లెటర్లను ఆయా పరిశ్రమల ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమాన్ని జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ పర్యవేక్షించగా.. వెలుగు అధికారులు, సిబ్బంది, కళాశాల యాజమాన్యం సహాయసహకారాలు అందించాయి.

అమరావతి సమాచారం



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో వేకువ జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహా మండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కళ్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు నిర్వహిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 108 బంగారు పుష్పాలతో పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,500 చెలించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.



రూ.300 దర్శనం టిక్కెట్లు : ఆగస్టు 29 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

కాటేజీలు : అక్టోబరు 11 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్నవి కేటాయిస్తారు.

అర్జిత సేవలు : అక్టోబరు 23వ తేదీకి గురువారం జారీ చేయనున్నారు.

ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

గమనిక : దర్శనం, సేవా టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్ కార్డులలో ఏదో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

✪ రూ.300 టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

✪ సేవా టిక్కెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు విధిగా కేంద్రానికి రావాలి. ✪ వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు అంగీకరించరు.

✪ కేంద్రం తెరిచి ఉండే వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు.

- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

దేవరపల్లిలో ఇసుక మేటలపై అభ్యంతరాల పరిశీలన


దేవరపల్లిలో పట్టాభూమిలో ఇసుక తవ్వకాలపై అభ్యంతరాలు తెలుసుకుంటున్న జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, అధికారులు

దేవరపల్లి(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే : మండలంలోని దేవరపల్లి శివారు పొట్టిదిబ్బలంకలో ఇద్దరు రైతులకు సంబంధించిన 3.50 ఎకరాల్లోని పట్టాభూమిలో ఇసుక మేటల తొలగింపు అనుమతులు ఇటీవల వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదివారం అనుమతులు రద్దు చేశారు. ఈ క్రమంలో మైనింగ్ శాఖ ఏడీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, భూగర్భ జలవనరుల శాఖ ఏఈ వందనంతో కలిసి జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు బుధవారం ఇసుక మేటలు వేసిన పట్టాభూమిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక మేటల తొలగింపునకు అనుమతులు తీసుకున్న రైతు సీతారెడ్డి, అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న రైతులు శ్రీనివాసరెడ్డి, సాంబిరెడ్డిల వాదనలను జేసీ తెలుసుకున్నారు. ఇక్కడ పట్టా భూములను, సాగవుతున్న మొక్కజొన్న పంటను జేసీ పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ భద్రు, ఏవో శివప్రసాద్, ఆర్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళలకు అవకాశాలు మెండు

పటమట, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న అన్నారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో మాస్టర్ మైండ్స్ పవర్ విజయవాడ ఆధ్వర్యంలో 'ఆడపిల్ల' అంశంపై కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గోరటి వెంకన్న మాట్లాడుతూ ప్రగతిశీల భారతంలో మహిళలు ముందంజ వేయాలన్నారు. రాజకీయ మార్పు కూడా మహిళల వల్లే సాధ్యం అవుతుందన్నారు. సమాజంలో మంచి, చెండు రెండు ఉంటాయని, మంచిని పాటించాలని, చెడుకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని, ఎటువంటి సమస్యలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. గజల్ గాయకులు కాశిరాజు కృష్ణ ఆడపిల్లలు నిర్భయంగా జీవించాలంటే ఏం చేయాలో పాట రూపంలో తెలియజేశారు. మాస్టర్ మైండ్స్ పవర్ అధ్యక్షుడు కోడూరు నరేంద్ర కుమార్ తరఫున, కళాశాల యాజమాన్యం తరఫున గోరటి వెంకన్న, కాశిరాజు కృష్ణను సత్కరించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సమాచార హక్కు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కోట ప్రసాద శివరావు, స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర సంఘటక్ కోట శ్రీకృష్ణ భగవాన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.విజయలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.విజయలక్ష్మి, ఉమెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎస్.కల్పన, సభ్యులు కె.శైలజ, డాక్టర్ కె.సుధారాణి, డాక్టర్ ఎ.నాగజ్యోతి, పద్మజ, శ్రీదేవి, రూప, విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాగ్గేయకారుడు గోరటి వెంకన్న, విద్యార్థినుల నృత్యాలు

స్వరాజ్యమైదాన్ రైతుబజారులో (నిన్నటి ధరలు)

విజయవాడ సబ్‌కలెక్టరేట్: వంకాయలు రూ.18/25, టమాట రూ.37, బెండ రూ.16, పచ్చిమిర్చి రూ.13, కాకర రూ.10, బీర రూ.14, క్యాబేజి రూ.18, క్యారెట్ రూ.46, దొండ రూ.16, బంగాళదుంప రూ.13, ఉల్లిపాయలు రూ.23, గోరుచిక్కుళ్లు రూ.20, దోస రూ.10, సొర రూ.8/7, పొట్ల రూ.10/12, అరటికాయ రూ.8/7, చామదుంప రూ.25, ములక్కాయ రూ.5/4, ఆకు కూరలు కట్ట రూ.2, కంద రూ.25, బీట్‌రూట్ రూ.22, కీరదోస రూ.20, బీన్స్ రూ.54, క్యాప్సికమ్ రూ.46, నిమ్మ (డజను) రూ.14/16, కొత్తిమీర కట్ట రూ.5/10, పుదీనా రూ.3/7, ముల్లంగి రూ.8, పచ్చిమామిడి రూ.6/8, అల్లం రూ.66. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతు బజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.

చేపల చెరువుకు సాగునీరు మళ్లిస్తున్న వ్యక్తిపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: పొలాలకు వెళ్లాల్సిన సాగునీటిని చేపల చెరువుకు మళ్లిస్తూ నీటిపారుదల శాఖ అధికారులకు అడ్డంగా దొరికి పోయాడు. అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ సాగునీటి మళ్లింపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బందరు కాల్వలో ప్రవహించే సాగునీరు గోసాల పరిధిలోని ఓ కాలువ నుంచి వణుకూరు పరిధిలోని 2 వేల ఎకరాలకు సాగు నీరు వెళ్లాల్సి ఉంది. కొద్ది రోజులుగా ఈ ప్రాంత పంట భూములకు నీరు చేరుకోవడం లేదు. దీనిపై రైతులు కంకిపాడులోని నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఎంత ప్రయత్నించినా నీరు కాలువ కింద ఉన్న ఆయుకట్టుకు వెళ్లకపోతుండడంతో అనుమానం ఏర్పడింది. దీంతో అధికారులు, సిబ్బంది వంతులవారీగా కాలువ పరిధిలో నిఘా పెట్టారు. ఈ నిఘాలో కాలువ నీళ్లలోకి ఓ వ్యక్తి ఉదయం 6 గంటలకే చేరుకొని పుల్లేరుకు నీరు వెళ్లే తూములకు అధికారులు ఏర్పాటు చేసిన లాకు రెగ్యులేటర్‌ను విరిచేయడం, రాళ్లను తొలగించడం చేసి తాను సాగు చేస్తున్న చేపల చెరువుకు నీటిని మళ్లిస్తున్నట్లు గుర్తించారు. బిత్తరపోయిన అధికారులు అతడ్ని ప్రశ్నించగా ప్రశ్నించింది అధికారులని తెలియక అడ్డదిడ్డంగా సమాధానం చెప్పడంతో వ్యవహారం పోలీస్‌స్టేషన్‌కు చేరింది. సాగునీటిని చోరీ చేస్తున్న వ్యక్తి వణుకూరు గ్రామానికి చెందిన రెంటపల్లి ఆంజనేయులుగా గుర్తించి నీటిపారుదల శాఖ ఏఈ వినోద్‌బాబు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఆంజనేయులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో ఈనాడు

▲ ఉదయం 9 గంటలకు దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ డివిజన్ యువజనోత్సవాలు ప్రారంభం.

▲ ఉదయం 10 గంటలకు గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశం.

▲ ఉదయం 11 గంటలకు గాంధీనగర్‌లోని అలంకార్ సెంటరు ధర్నా చౌక్‌లో వేతనాల పెంపు కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంభం.

▲ సాయంత్రం 4.15 గంటలకు స్వరాజ్యమైదానం రైతుబజారు వద్ద పర్యావరణ మానవ సమాజ భద్రత, బాధ్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టివినాయక ప్రతిమల ఉచిత పంపిణీ. ▲ సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర లయోలా కళాశాల కళాదర్శిని సాంస్కృతిక కళావేదిక పునఃప్రారంభోత్సవం.

- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)



వివేకం.. అలంకార్, స్వర్ణ ప్యాలెస్, శ్రీనివాసమహల్, రాఘవేంద్ర, వినాయక్, విజయలక్ష్మి (కానూరు), విజయలక్ష్మి (కంకిపాడు), **ఆనందో బ్రహ్మ..** వెంకటేశ్వర ప్యాలస్, రాజకుమారి, స్వాతి, రాంగోపాల్, **నిన్నుకోరి..** శకుంతల, **నక్షత్రం..** జయరాం, **Annabelle..** నవరంగ్, **ఖైదీ నెంబర్ 150..** కళ్యాణచక్రవర్తి, **ప్రతిక్షణం..** వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), **దర్శకుడు..** వెంకటస్వర్ణ ప్యాలెస్, **నేనే రాజు నేనే మంత్రి..** అన్నపూర్ణ, దుర్గామహల్, వెంకటకృష్ణ (పోరంకి), శ్రీరామచంద్ర (కంకిపాడు), వెంకటేశ్వర డీలక్స్ (ఇబ్రహీంపట్నం), **జయ జానకి నాయక..** అప్సర, సౌమ్య, నీలిమ, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), శ్రీనివాస (పోరంకి), శ్రీచంద్ర (కంకిపాడు), బాలాజీ (ఇబ్రహీంపట్నం), శివకృష్ణ (కొండపల్లి) **లై...** శైలజ, రామకృష్ణ, **ఫిదా..** కపర్థి, **వివేకం, ఆనందో బ్రహ్మ..** బాలాజీ సినీవిల్లా (పోరంకి),

రవీంద్రసినిమాస్ (పాయకాపురం): ఆనందో బ్రహ్మ.. జయ జానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి, వివేకం,

జి3 - రాజ్, యువరాజ్: ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక, వివేకం,

మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): Annabelle, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి, వివేకం,

సినీ పోలీస్ (PVP) (యం.జి. రోడ్): Annabelle (2D తెలుగు, ఇంగ్లీషు), ఆనందో బ్రహ్మ, బరేలీకి బర్ఫీ (హిందీ), జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, వివేకం,

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): Annabelle (2D తెలుగు, ఇంగ్లీషు), ఆనందో బ్రహ్మ, Dunkirk (2D ఇంగ్లీషు), జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా, Viceroys House (2D Eng.) వివేకం,

Y. Screens: (బస్టాండ్): ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి, వివేకం

Downloaded from PaperBoy App https://goo.gl/yR3OFT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జొన్నలగడ్డలో కలెక్టర్ పల్లెనిద్ర

అప్పటికప్పుడే సమస్యల పరిష్కారానికి చర్యలు

జొన్నలగడ్డ(నందిగామ(గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని జొన్నలగడ్డలో బుధవారం రాత్రి కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లె నిద్ర చేశారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకెళ్లిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని చింతల ఏడుకొండలుకు చెందిన వర్మి కంపోస్టు యూనిట్‌ను పరిశీలించారు. పంటకుంటను పరిశీలించారు. శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. రూ.1.20 కోట్లతో సిమెంటు రహదారుల అభివృద్ధి పనులు, పాఠశాలకు రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధుల మంజూరుకు ఆదేశాలిచ్చారు. 30 విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలని, ఎనిమిది మంది రైతులకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరుకు, పక్కాగృహాలు మంజూరు చేశారు. 245 సీఎల్ఎఫ్ వీధి దీపాలు, ఏఎంసీ నిధులతో డొంకరోడ్ల అభివృద్ధికి ఆదేశాలిచ్చారు. రహదారుల వెంట, పాఠశాలల్లో మొక్కలు నాటించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకుకూరలు పెంచాలన్నారు. పింఛన్లు, నిత్యావసర సరకుల పంపిణీ, తాగునీటి సరఫరా తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అయిదు పంటకుంటలు తవ్వించాలని ఆదేశించారు. గ్రామంలోని బీసీ బాలుర వసతిగృహాన్ని సందర్శించి మెనూ అమలును పరిశీలించారు. వసతిగృహం ఆవరణలో మొక్కలు నాటి నీరుపోశారు. మీసేవాకేంద్రాన్ని ప్రారంభించారు. వీఆర్వో కార్యాలయ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్‌ప్లాంట్‌ను పరిశీలించారు. మాగల్లు వద్ద మునేరులో విద్యుత్తు టవరు నిర్మాణానికి సంబంధించి స్థలం కేటాయించాలని తహశీల్దారు శ్రీరామకృష్ణను ఆదేశించారు. గురువారం నుంచి టవర్ నిర్మాణ పనులు ప్రారంభించాలని విద్యుత్తు ఏడీఈ శివనాగేశ్వరరావును ఆదేశించారు. ఏటిపట్టు గ్రామాల్లో విద్యుత్తు సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరీష్, బీసీ సంక్షేమశాఖ ఈఈ పెంటోజీరావు, ఎంపీడీవో సుమమాలిని, డీవైఈవో చంద్రకళ, డిఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ పి.వెంకటరమణ, ఏబీసీడబ్ల్యూవో కె.వెంకటేశ్వరరావు, ఏఎస్‌డబ్ల్యూవో శ్యాంసన్, విద్యుత్తు ఏడీఈ శివనాగేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీభార్గవి, సర్పంచి లగడపాటి పుష్పరేణి తదితరులు పాల్గొన్నారు.



వసతిగృహంలో మొక్క నాటుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణంలో 40 శాతం ప్రగతి

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణాల్లో 40 శాతం ప్రగతి సాధించామని, శుక్రవారం నాటికి 50 శాతానికి చేరుకోనున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) దినేష్‌కుమార్ బుధవారం దూర, దృశ్య, శ్రవణ సదస్సు (వీసీ) నిర్వహించగా, నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి కలెక్టరు పాల్గొని, జిల్లాలోని పరిస్థితులను వివరించారు. గృహ నిర్మాణాల విషయంలో పలువురు లబ్ధిదారులకు బ్యాంకు కోడ్ దోషాలు వస్తున్నాయని, వీటిని సరిచేసి, మంజూరులు, నిర్మాణాల ప్రక్రియ చేపడతామన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు కింద ఇప్పటికి 394 యూనిట్లను మంజూరు చేశామని, సెప్టెంబరు 15 నాటికి లక్ష్యాలను సాధించగలమన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాల విషయమై సీఎస్‌కు కలెక్టరు వివరించారు. వీసీలో జేసీ గంధం చంద్రుడు, డీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ

జొన్నలగడ్డ(నందిగామ(గ్రామీణం), న్యూస్‌టుడే: పల్లె నిద్ర కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ లక్ష్మీకాంతంకు వినతులు వెల్లువెత్తాయి. గోళ్లమూడి ఎస్సీ శ్మశాన వాటికకు రహదారి సౌకర్యం కోసం ఎకరం భూమిని సేకరించాలని, శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని తెదేపా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి బత్తిన రవి వినతిపత్రం ఇచ్చారు. ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని కొణతమాత్మకూరు సర్పంచి మేడా కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. రామిరెడ్డిపల్లి సమీప గ్రామాల ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి వినతులిచ్చారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని తెదేపా నాయకుడు లగడపాటి బాబి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

పెళ్లి చేసుకుంటానని, ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

యువకుడిపై కేసు నమోదు

పటమట, న్యూస్‌టుడే: మ్యాట్రిమోని ద్వారా పరిచయమై వివాహం చేసుకుంటానని నమ్మించి ఒకరిని, ఉద్యోగాలు ఇప్పిస్తానని మరికొందరిని మోసం చేసి డబ్బులు తీసుకున్న యువకుడిపై పటమట పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటమట పంటకాల్వ రోడ్డుకు చెందిన ఓ యువతి తిరుపతిలో డాక్టర్‌గా పనిచేస్తోంది. ఆమెకు మ్యాట్రిమోనిలో వివాహ సంబంధాలు చూశారు. వి.రాహుల్ అనే యుకువడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నట్లు, ఇంకా పెళ్లికాదని మ్యాట్రిమోనిలో తన వివరాలు పెట్టాడు. యువతిని వివాహం చేసుకుంటానని చెప్పి నమ్మించాడు. తన అవసరాల కోసం ఆమె దగ్గర నుంచి డబ్బులు అడిగి తీసుకునేవాడు. అలా దశలవారీగా యువతి నుంచి మొత్తం రూ.24 లక్షలు వరకు తీసుకున్నాడు. వివాహం చేసుకోకుండా కాలయాపన చేస్తుండడంతో అతని గురించి విచారించగా, ఇంతకుముందు కూడా ఇదే విధంగా ఇతర మహిళను మోసగించి డబ్బులు తీసుకున్నట్లు గుర్తించారు. అతన్ని డబ్బులు తిరిగి ఇచ్చేయమని చెప్పగా రూ.13 లక్షలు ఇచ్చాడు, ఇంకా 11 లక్షలు ఇవ్వాల్సి ఉంది. డబ్బులు ఇవ్వమంటే ఇవ్వడం లేదు. తమ బంధువుల దగ్గర కూడా ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మోసం చేసి డబ్బులు తీసుకున్నట్లు యువతి పేర్కొంది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీసులు కేసు నమోదు చేశారు.

మరో యువకుడి ఫిర్యాదు..

పటమట తోటవారి వీధికి చెందిన హేమంత కృష్ణకు రాహుల్ గతేడాది జులైలో పరిచయం అయ్యాడు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో తనకు పరిచయాలు ఉన్నాయని, డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. అతని మాటలు నమ్మి హేమంత్ రూ.3 లక్షలు ఇచ్చాడు. ఉద్యోగం కోసం హైదరాబాద్ రమ్మంటే అక్కడే వెళ్లి ఉన్నాడు. హేమంత్ ఏడాది పాటు ఉన్నా, అతనికి ఉద్యోగం ఇవ్వలేదు. దీంతో తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇచ్చేయమని చెబితే, లేవని చెప్పాడు. దీంతో అతను పటమట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మందుల నిల్వలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్

పాముకాటు మందు నిల్వలపై తనిఖీ



అవనిగడ్డ, న్యూస్‌టుడే: సోమవారం '24 గంటలలో 24 మందికి పాముకాట్లు' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జిల్లా పాలనాధికారి లక్ష్మీకాంతం స్పందించారు. తహసీల్దార్ బి.ఆశయ్యను అప్రమత్తం చేస్తూ పాముకాటు నివారణ మందుల నిల్వలు ఉన్నాయా, లేవో తెలుసుకుని పూర్తి స్థాయిలో నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. దీంతో బుధవారం తహసీల్దార్, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావు, ఎంపీపీ కనకదుర్గలతో కలిసి ఆసుపత్రిలో మందుల నిల్వలను తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. వరినాట్లు ముమ్మరంగా జరుగుతుండటంతో మరిన్ని మందులను ఎక్కువగా కొనుగోలు చేసి నిల్వలను పెంచాలని తహసీల్దార్ ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ కృష్ణదొరకు సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'దొండకాయ పల్లీ ఇగురు' మీచేతి వంట 'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు', జస్ట్ ఎ మినిట్ 'క్యాప్సికం ఫ్రిట్టర్స్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెంలో పరవళ్లు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ **డా. ఈటీవి** (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ **అమృతం** (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ **ఆరోగ్యమస్తు** (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
★ **జీవనరేఖ చైల్డ్ కేర్** - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
★ **బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం** (ఉ.10:00, మ.2:30, రా.9:30).
★ **విహారి** (మ.12:00, సా.6:30, రా.10:00)
★ **హెల్దీ డయాబెటిక్** (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: **మధురిమలు**, 7-00: **సన్‌రైజ్ సినిమా: కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: **మార్నింగ్ షో: హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: **మాటీ్న: ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: **ఈవినింగ్ షో: జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: **ఫస్ట్ షో: రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను **రాఘవపూడితో** గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడో క్రేప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – పన్నీర్ మఖనీ రైస్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం)** – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – బెల్లం రవ్వ హల్వా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – పన్నీర్ టమాటో మసాలా, **మ.2.30: చోటా షెఫ్** – పొటాటో క్యాబేజి బాల్స్, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి** – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.

రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్-19 పోటీలకు జిల్లా జట్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా నారాయణపురంలో వచ్చేనెల రెండో వారంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల చదరంగం, బాస్కెట్ బాల్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లను బుధవారం నగరంలోని ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాలలో ఎంపిక చేశారు. జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య (అండర్-19) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక పోటీలను ఇంటర్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి ఐనంపూడి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.విజయలక్ష్మి, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.విజయలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్‌శేషుబాబు, కళాశాల వ్యాయామ విద్యా అధ్యాపకురాలు వి.రవికాంతి, ఎన్‌బీవీఎస్ ప్రసాద్, వీఏఎం పద్మకుమారి, ఎ.సీతాకుమారి, పీఎస్ సరస్వతీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఎంపిక పోటీల అనంతరం జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను ఎస్‌జీఎఫ్ అండర్-19 జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్ శేషుబాబు వెల్లడించారు.

☛ టేబుల్ టెన్నిస్ బాలికల విభాగంలో ఎస్.మహితా చౌదరి, కె.జాగృతి, వై.కలామృత, జి.రాణి, వి.ఖ్యాతిశ్రీ, బాలుర విభాగంలో జె.ఆకాష్‌వర్ధన్, ఎ.ప్రదీప్, జె.ఆదర్శ్‌వర్ధన్, బి.ఆదిత్యరెడ్డి, ఎస్కే భినవ్ సఫ్దార్ హర్ష్మిలు ఎంపికయ్యారు.

☛ బాస్కెట్ బాల్ బాలుర విభాగంలో ఎస్కే అబ్దుల్ నజీర్, డీవీ సాయికమల్‌నాథ్, జి.రాంగోపాల్, పి.సందీప్‌కుమార్, పి.శ్రీకాంత్, పి.హరీష్, ఎం.యశ్వంత్, పి.సాయిహర్షవర్ధన్, ఎ.బాలాజీ, ఎం.సుధీర్, ఎం.వంశీరెడ్డి, ఎం.పవన్‌కుమార్‌లు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో ఆర్.సంధ్య, కె.అరుణశ్రీ, ఎం.నవ్యశ్రీ, ఐ.పూజ, కె.విఖ్యాతి, బి.శైలజ, శ్రీసాతిరాతి, బి.కావ్యజ మౌరి, బి.మెర్సీ మాధురి, జి.శ్వేత, కె.శివనాగమణి, కె.సంజనలు ఎంపికయ్యారు.

☛ చదరంగం బాలికల విభాగంలో ఎ.లక్ష్మిసాహితి, ఎం.మాయావతి, టి.రూపాలి, కేఎల్‌యశస్వి, జి.షరోన్ రాణి, బాలుర విభాగంలో పి.జ్యోతి కిరణ్, కేవీసుభాష్, ఎన్‌ఎంఎస్‌వీ శ్రీహర్ష, సీహెచ్ నితీష్, పి.కమల్ తేజలు ఎంపికయ్యారు.

జిమ్నాస్టిక్ పోటీలకు జిల్లా జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులో త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14, 17 బాలబాలికల జిమ్నాస్టిక్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును బుధవారం మొగల్రాజపురంలోని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జిమ్నాజియమ్ హాలులో ఎంపిక చేశారు. జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక పోటీల్లో పలువురు క్రీడాకారులు పాల్గొనగా.. స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి కె.శకుంతలాదేవి పర్యవేక్షణలో శాయ్ జిమ్నాస్టిక్ కోచ్ పి.అంజనాదేవి, జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, అధ్యక్షుడు సీహెచ్‌సుధాకర్, కమిటీ సభ్యులు హాజరై జిల్లా జట్టును ఎంపిక చేశారు.


చదరంగ జట్ల ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న ఇంటర్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి ఐ.ఆనంద్‌కుమార్

క్రీడాధ్వని

27న జిల్లా అండర్-15 క్రికెట్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27న స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో జిల్లా అండర్-15 క్రికెట్ జట్టును ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి ఎ.యల్లారావు తెలిపారు. సెప్టెంబరు ఒకటి, 2003 తర్వాత జన్మించిన వారు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఏసీఏ అంతర్ జిల్లాల అండర్-15 క్రికెట్ టోర్నీలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు తెల్లటి క్రీడా దుస్తులతో పాటు క్రికెట్ కిట్, బంతితో అదే రోజు ఉదయం 7.30 గంటలకు స్టేడియంలోని జిల్లా క్రికెట్ సంఘం కార్యాలయంలో హాజరవ్వాలని సూచించారు.

నేడు జిల్లా సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు: జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24న ఉదయం 9 గంటలకు కృష్ణలంకలోని ఏపీఎస్‌ఆర్‌ఎంసీహెచ్ స్కూల్‌లో జిల్లా సబ్ జూనియర్ (అండర్-15) బాలుర హ్యాండ్‌బాల్ జట్టును ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి ఆర్.సీజర్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చేనెల 2, 3 తేదీల్లో కృష్ణా జిల్లా జి.కొండూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు వయసు ధ్రువ పత్రంతో 24న ఉదయం 9 గంటలకు స్కూల్ మైదానంలో హాజరవ్వాలని సూచించారు.

ఎంపిక పోటీల అనంతరం తుది జట్టును వెల్లడించారు.

☛ బాలికల జట్టులో ఎస్.ఐశ్వర్య, ఎస్.ప్రగ్న, కె.సూర్యకళ, ఎం.నాగలక్ష్మిలలితాదేవి, ఎం.కీర్తన, బాలుర జట్టులో ఎం.వేణుగోపాల్, ఎస్.ధీరజ్, ఎం.రుష్యేందర్ రెడ్డి ఎంపికయ్యారు.

ఆలిండియా రైల్వే అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఇటీవల తమిళనాడు రాష్ట్రం తిరుచ్చిలో నిర్వహించిన ఆలిండియా ఇంటర్ డివిజనల్ రైల్వే అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన బెజవాడ డివిజన్ అథ్లెట్లను బుధవారం డీఆర్‌ఎం ఆర్.ధనుంజయులు తన ఛాంబరులో ప్రత్యేకంగా అభినందించారు. 'ఫాస్టెస్ట్ మాన్ ఆన్ ఇండియన్ రైల్వేస్'గా ప్రశంసలందుకున్న మణికందరాజ్‌తో పాటు పతకాలు సాధించిన మహిళా అథ్లెట్లు కార్తీక, అఖిల, సౌమ్యలను కూడా ఆయన అభినందించారు. వీరంతా ఈ నెల 25 నుంచి చెన్నైలో జరిగే భారత రైల్వే అథ్లెటిక్ జట్టు శిక్షణ శిబిరంలో పాల్గొంటారని వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు వివరించారు. శిక్షణ శిబిరం అనంతరం చెన్నైలో అక్టోబరులో జరిగే జాతీయ ఓపెన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌ఎంతో పాటు ఏడీఆర్‌ఎం కె.వేణుగోపాలరావు,అధికారులు డి.కృష్ణమూర్తి, షిఫాలి, జీవీవీఎస్ రాజు, ఎస్ఆర్ గాంధీ తదితర అధికారులు అథ్లెట్లు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

లారీని వెనుక నుంచి ఢీకొన్న గరుడా బస్సు

16 మందికి గాయాలు

డి.మల్కాపురం(చౌటుప్పల్‌గ్రామీణం),న్యూస్‌టుడే: హైదరాబాద్ - విజయవాడ జాతీయరహదారిపై బుధవారం తెల్లవారుజామున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు.


ప్రమాదంలో నుజ్జయిన బస్సు ముందు భాగం



బాధితులు రమాదేవి, ఫణికుమార్‌లను అంబులెన్సులో ఆస్పత్రికి తరలిస్తూ...

పోలీసుల కథనం ప్రకారం.. విజయవాడలోని ఆటోనగర్ బస్టాండు నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ గరుడా బస్సు (ఏపీ16జెడ్0477) మంగళవారం రాత్రి పది గంటలకు బయలుదేరింది. బుధవారం తెల్లవారుజామున 3:30 నిమిషాలకు దండుమల్కాపురానికి చేరుకుంది. ఈ సమయంలో కృష్ణా జిల్లా అంగలూరుకు చెందిన బస్సు డ్రైవర్ వెమన అంకనబాబు ముందున్న లారీ దాటబోతు అదుపు తప్పి వెనుక నుంచి లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బస్సు ఎడమ వైపు ముందు భాగం మొత్తం నుజ్జయినది. ముందు వరసులో కూర్చున్న ప్రయాణీకులు హైదరాబాద్‌లోని మణికొండకు చెందిన పొట్లూరి రమాదేవి(56), బండ్లగూడకు చెందిన టెతని ఫణికుమార్(38), గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన డీవీఎన్ రామకృష్ణప్రసాద్(38), తాడేపల్లికి చెందిన పొట్టి రేణుక(24), విశాఖపట్నం జిల్లా కైలాసపురానికి చెందిన అక్కిరేట అప్పలరాజు(47), శోభనాద్రిచార్యులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మరో పది మంది ప్రయాణీకులు స్వల్పంగా గాయపడగా 108 అంబులెన్సులో చౌటుప్పల్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సను నిర్వహించారు. స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నవీన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హృద్రోగ నిపుణుడి మృతి

సూర్యారావుపేట (విజయవాడ): విజయవాడ కేర్ ఆసుపత్రి అధినేత, ప్రముఖ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ నల్లమోతు సుబ్బారావు (84) బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. గుంటూరు మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేసిన సుబ్బారావు గత 50 సంవత్సరాలుగా విజయవాడ, సూర్యారావుపేటలోని ఎన్.సుబ్బారావు ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందిస్తున్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విజయవాడ రమేష్ ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్.మురళీకృష్ణ వీరి పెద్దకుమారుడు. గురువారం ఉదయం 8 గంటలకు డాక్టర్ అంత్యక్రియలు జరుగుతాయని డాక్టర్ మురళీకృష్ణ వెల్లడించారు.

రైల్వే కార్యాలయాల్లో విజిలెన్స్ తనిఖీలు

విజయవాడ: సికింద్రాబాద్‌కు చెందిన రైల్వే విజిలెన్స్ బృందం బుధవారం విజయవాడలోని రైల్వే ప్రధాన ఆస్పత్రితో పాటు డీఆర్‌ఎం కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. పలు ఆరోపణల నేపథ్యంలో రైల్వే ఆస్పత్రిల్లో సిక్‌లిస్ట్ విభాగం, డీఆర్‌ఎం కార్యాలయంలోని డివిజనల్ ఫైనాన్స్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. పలు రికార్డులను సీజ్ చేసి తమ వెంట తీసుకెళ్లారు. ఫిర్యాదులను పురస్కరించుకొని త్వరలోనే మరిన్ని కార్యాలయాల్లో తనిఖీ చేస్తామని విజిలెన్స్ అధికారులు స్పష్టం చేశారు.

స్థాయీ సంఘం సభ్యులుగా ఆరుగురు ఎన్నిక

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ స్థాయీ సంఘం సభ్యులుగా అధికార తెదేపా పక్షానికి చెందిన ఆరుగురు కార్పొరేటర్లు సభ్యులు ఎన్నికయ్యారు. ఏడాది కాలానికి గత సభ్యుల పదవీ కాలవ్యవధి ఇటీవల ముగియడంతో వారి స్థానే మరో ఆరుగురు కార్పొరేటర్లను కొత్త సభ్యులను ఎన్నుకునేందుకు పాలకపక్షం చర్యలు తీసుకుంది. ఈమేరకు అధికారపక్షం నుంచి దేవినేని అపర్ణ(2వ డివిజన్), కొత్త రమాదేవి(12వ డివిజన్),బుగతా ఉమామహేశ్వరి(56వ డివిజన్), యేదుపాటి రామయ్య(28వ డివిజన్), కనపర్తి వెంకటేశ్వరరావు(38వ డివిజన్), ఆత్కూరి రవికుమార్(45వ డివిజన్) కార్పొరేటర్లను ఎంపిక చేసి స్థాయీ సంఘం సభ్యుల పదవుల కోసం నగరపాలక సంస్థ ఎన్నికల అధికారులకు నామినేషన్లు దాఖలు చేయించారు. ఆపై అధికార, విపక్షాల నుంచి మరెవరూ స్థాయీ సంఘం సభ్యులుగా పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వీరు ఆరుగురు ప్రస్తుతం స్థాయీ సంఘం సభ్యులుగా ఎన్నికైనట్లుగా నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ బుధవారం ప్రకటించారు.

రుణాల లబ్ధిదారులు.. రైతుల కోసం ప్రత్యేక కంట్రోల్ రూం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర కార్పొరేషన్ల ద్వారా రుణాలను పొందే లబ్ధిదారులు, రైతుల కోసం మచిలీపట్నంలోని కలెక్టరు కార్యాలయంలో ప్రత్యేక కంట్రోలు రూమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. నగరంలోని ఉపకలెక్టరు కార్యాలయంలో బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ, రెవెన్యూ, వ్యవసాయ, బ్యాంకు అధికారులు, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు కంట్రోల్ రూమ్‌లో ఉంటారన్నారు. వీరు ఆయా వర్గాల నుంచి వచ్చే సమస్యలను గుర్తించి, బ్యాంకర్ల ద్వారా రుణాలను మంజూరు చేసేలా చూస్తారన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు 72 గంటలలో రుణాలను మంజూరు చేయాలన్నారు. రెడ్‌క్రాస్ సంస్థలో అధికారుల భాగస్వామ్యం అవసరమన్నారు. ఆయా శాఖల అధికారులు పెద్ద ఎత్తున సభ్యత్వాలను చేర్పించాలన్నారు. కలెక్టరు తన వంతుగా ₹ 1000లను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టరు శ్రీధర్‌రెడ్డికి అందజేశారు. తనతో పాటు జేసీ-2, ఇతర అధికారులు ₹ 1000 చొప్పున చెల్లించి సభ్యత్వం పొందినట్లు వివరించారు.


కారును విడుదల చేస్తున్న సిద్ధార్థ తదితరులు

వెర్నా నెక్ట్స్ జనరేషన్ కారు విడుదల

కృష్ణలంక, న్యూస్‌టుడే: కుశలవ హ్యుందాయ్ లబ్బీపేట షోరూంలో బుధవారం హ్యుందాయ్ ది నెక్ట్స్ జనరేషన్ వెర్నా(అయిదోతరం) కారును విడుదల చేశారు. షోరూం డైరెక్టర్ చుక్కపల్లి సిద్ధార్థ మాట్లాడుతూ కొత్తగా విడుదలైన కారుకు పెట్రోల్, డీజిల్ ఇంజిన్ల సదుపాయం ఉందన్నారు. బెస్ట్ ఇన్ సగ్‌మెంట్ ఫీచర్స్, సన్‌రూఫ్, 7.0 ఏవీఎన్, క్రూస్ కంట్రోల్స్, 6 ఎయిర్ బ్యాగులు, వెంటిలేటెడ్ సీట్లు తదితర అధునాతన సదుపాయాలను కలిగి ఆకర్షణీయమైన డిజైన్లలో రూపొందించారన్నారు. వెర్నా కొత్త వెర్షన్ ప్రారంభ ధరలు మొదటి 20,000 మంది వినియోగదారులకు మాత్రమే వర్తిస్తాయని, అనంతరం కొత్త ధరలను నిర్ణయించనున్నట్లు హ్యుందాయ్ ప్రతినిధులు తెలిపారు. జీఎం అబ్దుల్ బాసిత్, సుందరం ఫైనాన్స్, ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ మేనేజర్లు ఎస్డీఎన్ శ్రీనివాస్, ప్రసాద్, పవన్, సేల్స్ మేనేజర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి నూతన నమూనాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న నిర్వాహకులు

మార్కెట్లోకి టాటా ఏస్ కొత్త మోడళ్లు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: టాటా మోటార్స్‌కు చెందిన టాటా ఏస్ 3 నూతన మోడళ్లను విజయవాడ పున్నమిఘాట్‌లో మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా టాటా మోటార్స్ రాష్ట్ర హెడ్ రవి ఉపాధ్యాయ మాట్లాడుతూ టాటా ఏస్ వాహనాలను 15 శాతం అదనపు లోడ్‌బాడీతో మార్కెట్‌లోకి ప్రవేశపెట్టినట్లు తెలిపారు. నూతన మోడల్ వాహనాల కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన బహుమతులు అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రొలైఫ్ ఇంజన్ అందుబాటు ధరల్లో వారెంటీతో ఇస్తున్నామన్నారు. టాటా మోటార్స్ రాష్ట్ర ప్రొడెక్ట్ హెడ్ శ్రీకాంత్, టెరిటరీ సేల్‌స మేనేజర్స్ నసీరుద్దీన్, అమీర్, జాస్పర్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Junior Inter
STUDY PLAN
CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6

2) Hydrogen bond, types

3) Dipole moment def., applications

4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_P - C_V$ = R 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_C, K_P relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-*Al* alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.

4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT